epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుక.. మన పత్రిక	తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 126 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 6 మార్చి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |



## నియోజకవర్గాల పునర్విభజనలో తీవ్ర నష్టం

- జనాభా నియంత్రణ కాదు.. ఇప్పుడు నిర్వహణే ముఖ్యం: అసెంబ్లీలో చంద్రబాబు
- ఒకరు వద్దు.. ముగ్గురు ముద్దు.. మారిన పరిస్థితులకు తగ్గట్టు కొత్త నినాదం
- ఫెర్టిలిటీ రేటు 1.5కి పడిపోవడం భవిష్యత్తుకు ప్రమాదకరమని వెల్లడి
- ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం' అందిస్తామని ప్రకటన
- తెలుగు జాతి శక్తిమంతంగా ఉండాలంటే జనాభా 5 కోట్లకు తగ్గకూడదని ఉద్ఘాటన

5



# ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

### కాంగ్రెస్ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి

- ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి పోటీ
- పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయించని స్వతంత్ర అభ్యర్థి
- చివరి రోజు కావడంతో ఇద్దరూ నామినేషన్ల దాఖలు
- సీఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేల రాకతో కోలాహలం

**హైదరాబాద్, మార్చి 5:** రాజ్యసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. నామినేషన్లు ముగ్గురు వేసినా, ఇండిపెండెంట్‌గా వేసిన సాయి అనే వ్యక్తి నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంది. పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయాల్సి ఉన్నా, అతను కేవలం నామినేషన్ వేశారు. దీంతో స్క్రూటినీలో చెల్లుబాటు కాదు. ఈ కారణంగా ఇద్దరి ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. సింఘ్వీ.. మూడు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేయగా.. వేం నరేందర్ రెడ్డి నాలుగు సెట్‌లు, ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి.. ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మిగతా 2 లో

## నేటి నుంచి పల్లెల్లో 'ప్రజాపాలన' పండుగ

10 రోజుల పాటు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక డ్రైవ్ ● ఉత్తమ సేవలకు రాష్ట్రస్థాయి పురస్కారాలు 2

## తగ్గేదే లేదంటున్న ఇరాన్

### ఇజ్రాయిల్, అమెరికాకు దీటుగా జవాబు

మిస్సైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్

చైనా సహకారంతోనే అంటూ అంతర్జాతీయ కథనాలు



ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వ లు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రం ప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న వి ధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు.

### అమెరికా కోసం భారత నావికాదళం

4



- అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్
- వార్తలను తిప్పికొట్టిన భారత ప్రభుత్వం



2

## ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

కడియం విచారణ పూర్తి..

దానం విచారణ 7కు వాయిదా


## రీ లొకేషన్ కోసం ప్రత్యేక పాలసీ



5

## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

- తెలంగాణలో 14 నుంచి, ఎపిలో 16 నుంచి పరీక్షలు
- వాట్సాప్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం



2

తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధిం చిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్ఎస్‌సీ బోర్డులు పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు.

## కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు

- హైకోర్టుకు వివరించిన తెలంగాణ ప్రభుత్వం
- అవకతవకలు, డబ్బు దుర్వినియోగంపైనే దృష్టి
- తదుపరి విచారణ 12కు వాయిదా వేసిన కోర్టు

2





## మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

- ప్రక్షాళన పేరిట రూ. 1.50 లక్షల కోట్ల స్కామ్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయి ధ్వజం
- నాగోల్ వద్ద మూసీ పరివాహక ప్రాంతాల పరిశీలన

3

మూసీ పునరుద్ధరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ దోపిడీకి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం నాగోల్ సమీపంలోని మూసీ పరివాహక ప్రాంతాలను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తదితర నేతలతో కలిసి ఆయన పరిశీలించారు.

## ఒకట్రెండు రోజుల్లో లొంగిపోనున్న మావోయిస్టులు

- చరిత్రలోనే అతిపెద్ద లొంగుబాటు కానుందని సమాచారం
- 100 మందికి పైగా జనజీవనస్రవంతిలో కలిసే అవకాశం



5



# ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

**కడియం విచారణ పూర్తి.. దానం విచారణ 7కు వాయిదా**

**హైదరాబాద్, మార్చి 5:** పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. గురువారం కడియం శ్రీహరిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. కొన్ని గంటలపాటు సాగిన ఈ విచారణ ముగిసింది. మరో ఎమ్మెల్యే దానం నాగేందర్ విచారణ పూర్తి కాలేదు. ఆయన విచారణను శనివారానికి అంటే.. మార్చి 7వ తేదీకి వాయిదా వేశారు. ఈ కేసులో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఇరు వర్గాలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు సూచించారు. దీంతో ఈ పిటిషన్లను స్పీకర్ శనివారం విచారించనున్నారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొన్న పలువురి ఎమ్మెల్యేల విచారణ ఇప్పటికే పూర్తయింది. వారందరికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చీట్ ఇచ్చిన విషయం విదితమే. ఈ కేసులో ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను విచారించాల్సి ఉంది. ఆయన విచారణ కూడా పూర్తయితే.. ఈ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి వస్తుంది.

# నేటి నుంచి 'ప్రజాపాలన'

**హైదరాబాద్, మార్చి 5 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ నేటి నుంచి సరికొత్త దశకు చేరుకోనుంది. ఈ నెల 6 నుంచి 15 వరకు పది రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు పారిశుద్ధ్యం, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్ బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమాల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా 'నోడల్ సెల్'ను ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ క్షేత్రస్థాయి పురోగతిపై నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రేపు (మార్చి 6న) ఉమ్మడి జిల్లాల స్థాయిలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రుల అధ్యక్షతన సన్నాహక సమావేశాలు నిర్వహించి, కార్యాచరణను ఖరారు చేయనున్నారు. ఈ 10 రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో అత్యుత్తమ పనితీరు కనబర్చిన కార్యాలయాలు, సంస్థలకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పత్రాలు మరియు పురస్కారాలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడం, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం వంటి అంశాలకు ఈ కార్యక్రమంలో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ డ్రైవ్‌ను విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.


# ఐదంతస్తుల భవనం నుంచి పడి ముగ్గురి దుర్మరణం

**హైదరాబాద్, మార్చి 5:** నగరంలోని టోలిచౌకీలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఐదంస్తుతల భవనం నుంచి పడి పలువురు కార్మికులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీమ్.. సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో భవన నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులు పైనుంచి కిందకు పడిపోయారు. దాంతో ముగ్గురు అడికక్కడే మృతిచెందగా, పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. టోలిచౌకీలో జరిగిన ప్రమాదానికి సంబంధించి బిల్డింగ్‌కి జీ౦2 మాత్రమే పర్మిషన్ ఉన్నట్టుగా గుర్తించారు. ఈ విషయంపై షేక్ పేట్ ఎమ్మార్వో స్పందించారు. 'మిగతా ఫ్లోర్లకు పర్మిషన్ లేనందున బిల్డింగ్‌ని సీజ్ చేయబోతున్నాం. ఇద్దరు ఇక్కడికి ఇక్కడే మృతి చెందారు. ఇంకొకరు చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. మొత్తం ముగ్గురు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికంగా ఉన్న ఓలివ్ హాస్పిటల్‌లో చేర్చాం. మృతి చెందిన మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించాం' అని తెలిపారు.

# భర్త మృతిని తట్టుకోలేక భార్య మృతి

**4 గంటల వ్యవధిలోనే దంపతుల కన్నుమూత**

**జగిత్యాల, మార్చి 6:** జగిత్యాల జిల్లాలో హృదయాన్ని కలిచివేసే విషాద ఘటన చోటుచేసుకుంది. పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. మద్దులపల్లి గ్రామానికి చెందిన ఆయన తల్లిదండ్రులు చుక్కరెడ్డి, శంకరవ్వ కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే కన్నుమూశారు. సమాచారం ప్రకారం చుక్కరెడ్డి అనారోగ్యంతో బుధవారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో మృతి చెందారు. భర్త మృతిని తట్టుకోలేక ఆయన భార్య శంకరవ్వ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ విషాదంతో తీవ్రంగా కలత చెందిన ఆమె అదే రోజు రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో కన్నుమూశారు. నాలుగు గంటల వ్యవధిలోనే దంపతులు ఇద్దరూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కాగా కుమారుడు సత్తిరెడ్డి నాలుగు రోజుల క్రితమే వ్యవసాయ విజ్ఞాన యాత్రకు వెళ్లినట్లు సమాచారం. ఈ ఘటనతో మద్దులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

మొదటి పేజీ తరువాయి

10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈ నామినేషన్లను ఎన్నికల అధికారి పరిశీలించనున్నారు. ఎమ్మెల్యేల సంతకాలు లేని ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించనున్నారు. దాంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థులు నిలవనున్నారు. వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బరిలో నిలపలేదు. గతంలో తెలంగాణ నుంచి రాజ్యసభకు వెళ్లిన అభిషేక్ మను సింఘ్వీ పదవి కాలం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మరోసారి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించింది. ఇక తెలంగాణ నుంచి మరో రాజ్యసభ స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు, సూపర్ సీనియర్లు దాదాపు 16 మంది పోటీ పడ్డారు. ఆ జాబితాలోని ఎవరికి ఈ రాజ్యసభ స్థానం దక్కుతుందంటూ తీవ్ర ఉత్కంఠ సైతం నెలకొంది. అందుకోసం బుధవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. పార్టీ అగ్రనేతలతో వరుస భేటీలు అయ్యారు. చివరకు తన సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు చేయించుకున్నారు.

**చివరి రోజు కోలాహలం**

కాంగ్రెస్ తరఫున అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి సీఎం రేవంత్‌తో పాలు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పెద్ద ఎత్తున అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. తెలంగాణ తరఫున రాజ్యసభకు రెండోసారి వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నట్లు అభిషేక్ సింఘ్వీ తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, కేసీ వేణుగోపాల్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వేం నరేందర్‌రెడ్డి చెప్పారు. పస్తుతం సిటింగ్ ఎంపీగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ పేరును కాంగ్రెస్ ఎంపిక చేయగా ఆయన బుధవారం సాయంత్రమే హైదరాబాద్ వచ్చారు. రెండో స్థానానికి అభ్యర్థి ఎవరనే దానిపై రాత్రి వరకు చర్చలు, సంప్రదింపుల తర్వాత వేం నరేందర్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. ఈయనకు రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా కోరడం, అందరితో సన్నిహిత సంబంధాలుండే నరేందర్‌రెడ్డి పేరుపై ఎవరి నుంచీ అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో అధిష్ఠానం కూడా చివరకు సీఎం మాటకే ప్రాధాన్యం ఇచ్చింది. ఒకవేళ బీఆర్ఎస్ తన అభ్యర్థిని రంగంలోకి దింపితే రెండో స్థానానికి పోటీ అనివార్యమవుతుంది. ఆ పార్టీ పోటీలో లేకుంటే రెండు స్థానాలను కాంగ్రెస్ ఏకగ్రీవంగా దక్కించుకుంటుంది. మొదటి స్థానానికి అభిషేక్ సింఘ్వీ ఎన్నికకు ఎలాంటి సమస్య లేదు. రెండో స్థానానికి అవసరమైన మెజార్టీ కాంగ్రెస్‌కు లేదు. ఎంఐఎంపై ఆధారపడాల్సి ఉంటుంది. పోటీ లేకుంటే ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. అయితే ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది.



# కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు

**హైకోర్టుకు వివరించిన తెలంగాణ ప్రభుత్వం**

**అవతకవకలు, డబ్బు దుర్వినియోగంపైనే దృష్టి**

**తదుపరి విచారణ 12కు వాయిదా వేసిన కోర్టు**





**హైదరాబాద్, మార్చి 5:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ ఏర్పాటు వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి హైకోర్టుకు స్పష్టం చేశారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైందని తెలిపారు. ఎవరినో టార్గెట్ చేసేందుకు జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ ఏర్పాటు చేయలేదని హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. గురువారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఏర్పాటు.. అందించిన నివేదికపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఏజీ, పిటిషనర్ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని స్పష్టం చేశారు. కాళేశ్వరం నిర్మాణంలో అధికార దుర్వినియోగం జరిగిందని హైకోర్టుకు ఏజీ వెల్లడించారు. ఇక పిటిషనర్ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. పలువురిపై కమిషన్ తప్పుడు అభియోగాలు నమోదు చేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో బిజినెస్ రూల్స్ ఎక్కడా ఉల్లంఘించ లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినట్లు పిటిషనర్ తరుపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేసీఆర్‌ను సాక్షిగా పిలిచి దోషిగా ఆరోపణలు చేయడం సరికాదంటూ న్యాయవాది తన వాదనలు వినిపించారు. తప్పుడు విధానంలో కమిషన్ నోటీసులు ఇచ్చిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్థల మార్పిడి, ప్రాజెక్ట్ ఖర్చు అంచనాతోపాటు నిర్మాణ సంస్థలకు ఇవ్వడంలో ఎవరు లబ్ది పొందలేదన్నారు. ఈ కాళేశ్వరం కమిషన్ నివేదిక చెల్లదని.. దీనిపై స్టే ఇవ్వాలని హైకోర్టును పిటిషనర్ న్యాయవాది కోరారు. ఈ వాదనలు విన్న హైకోర్టు.. తదుపరి విచారణ మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

- తెలంగాణలో 14 నుంచి, ఎపిలో 16 నుంచి పరీక్షలు
- వాట్సాప్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం

**హైదరాబాద్, మార్చి 5:** తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్ఎస్‌సీ బోర్డులు పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ



విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి. విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి. అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్ఎస్‌సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవాలని సూచించారు.

# తెలంగాణలో భారీ వర్షాలు

- మార్చి 18 లేదా 19 తర్వాత భారీ వానలు
- అప్పటి వరకు తప్పని భానుడి భగభగలు
- వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు

**హైదరాబాద్, మార్చి 5 :** తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో వాతావరణం అనూహ్యంగా మారనుంది. మార్చి మధ్య వరకు భానుడి భగభగలు కొనసాగనుండగా.. ఆ తర్వాత అకాల వర్షాలు పలకరించనున్నాయని వాతావరణ శాఖ వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎండలు ముదిరిపోతున్నాయి. మార్చి 18వ తేదీ వరకు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు గరిష్టంగా 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకు చేరవచ్చు. హైదరాబాద్ నగరంలో పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల నుంచి 37 డిగ్రీల మధ్య నమోదు కానున్నాయి. మధ్యాహ్నం 12 నుండి 4 గంటల మధ్య ప్రజలు అనవసరంగా బయటకు రాకూడదని.. ముఖ్యంగా వృద్ధులు , చిన్నారులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తూ మార్చి 18 లేదా 19వ తేదీ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈసారి కురిసే వర్షాలు గత ఫిబ్రవరిలో వచ్చిన వానల కంటే తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ అంచనా వేస్తున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలతో పాటు కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశం ఉంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పంట కోత దశలో ఉన్న రైతులు ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది తెలంగాణలో వాతావరణ మార్పులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఫిబ్రవరి రెండో వారం నుంచే వేసవి ఛాయలు మొదలవ్వడం, మళ్ళీ నెలాఖరులో అకాల వర్షాలు ముంచెత్తడం దీనికి నిదర్శనం. ఈ ఏడాది ఎల్-నినో ప్రభావం వల్ల సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఉష్ణోగ్రతల పెరుగుదల దృష్ట్యా రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేశారు. ఎండల వల్ల డీహైడ్రేషన్ బారిన పడకుండా నిమ్మరసం, కొబ్బరి నీళ్ల వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

- ప్రక్షాళన పేరిట రూ. 1.50 లక్షల కోట్ల స్కామ్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయి ధ్వజం
- నాగోల్ వద్ద మూసీ పరివాహక ప్రాంతాల పరిశీలన



**హైదరాబాద్,మార్చి 5:** మూసీ పేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ పరివాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.



# త్వరలో కొత్త రాజకీయ పార్టీ

- 'తెలంగాణ ఫస్ట్' నినాదంతో ముందుకు..
- జాగృతి అధ్యక్షురాలు కవిత
- లిక్కర్ కేసు కొట్టేయడంతో శ్రీవారి సేవలో..



**తిరుపతి, మార్చి 5:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తిరుమలకు కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకునేందుకు తిరుపతి చేరుకున్నారు. తిరుపతిలోని అలిపిరి వద్ద నుంచి కాలినడకన తిరుమల బయల్దేరిన ఆమె.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. గత నాలుగేళ్లుగా చేయని తప్పుకు తాను మానసిక వేదన అనుభవించానని కవిత తెలిపారు. అయితే దేవుడి దయతో తనపై ఉన్న కేసును కోర్టు పూర్తిగా కొట్టివేసిందని చెప్పారు. ఆ కేసు నుంచి విముక్తి లభిస్తే కాలినడకన తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటానని మొక్కుకున్నానని, ఆ మొక్కును తీర్చుకోవడానికి ఇప్పుడు తిరుమలకు వచ్చానని వెల్లడించారు. అదే సమయంలో తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ పార్టీని స్థాపించనున్నట్లు చెప్పారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలకు సేవ చేసే పార్టీగా దీనిని తీర్చిదిద్దుతామని కవిత తెలిపారు. తెలంగాణ ఫస్ట్ అనే నినాదంతో ప్రజల సమస్యలను మైక్రో లెవెల్‌లో పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ సరిగా నిర్వహించలేకపోయాయని ఆమె విమర్శించారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై తమకు ఎలాంటి ద్వేషం లేదని, రాజకీయ ఆధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకించామని కవిత స్పష్టం చేశారు. అలాగే హైడ్రా చర్యలపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. హైడ్రా పేదలను ఇబ్బంది పెట్టి పెద్దల కోసం పనిచేస్తోందని ఆరోపించారు. తాను ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాడతానని కవిత అన్నారు. అలాగే తనకు న్యాయం చేసిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్‌లో మరో రియల్ మోసం

## ప్లాట్ల పేరుతో జనానికి కుచ్చుటోపీ



**హైదరాబాద్, మార్చి 5:** హైదరాబాద్ లో మరో రియల్ ఎస్టేట్ మోసం వెలుగులోకి వచ్చింది. అపార్ట్‌మెంట్ల నిర్మాణం పేరుతో వందల కోట్ల రూపాయలకు కుచ్చుటోపీ పెట్టింది త్రిపురా కన్‌స్ట్రక్షన్స్. దీంతో పోలీసులు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పసుపులేటి సుధాకర్ అతని భార్యను అరెస్ట్ చేశారు . మరోవైపు సుధాకర్ కూతురు అల్లుడు పరారీలో ఉన్నారు. నెల్లూరు జిల్లా కావలకు చెందిన పసుపులేటి సుధాకర్ ఐదవ తరగతి వరకే చదువుకున్నాడు. భవన నిర్మాణ కార్మికుడిగా సెంట్రింగ్ మేస్త్రిగా పని చేశాడు. నెల్లూరులో బతకలేక తెలంగాణకు మకాం మార్చాడు. ఇళ్ల నిర్మాణంలో కిటుకులు నేర్చుకున్నాడు. అంచలంచలుగా ఎదిగాడు. త్రిపురా కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ పెట్టాడు. కోట్ల రూపాయలు కళ్ళరా చూశడు. కావలిలో 100 ఎకరాలకు పైగా భూములు కొనుగోలు చేశాడు. డబ్బుకు కొదువ లేదు. కాబట్టి పొలిటీషియన్ కావాలనుకున్నాడు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల్లో పోటీకి చకచక పావులు కదిపాడు. 2019లో జనసేనలో చేరిన సుధాకర్ కావలి నియోజక వర్గం నుంచి పోటీ చేశాడు. కోట్ల రూపాయలు ఖర్చు చేసిన గెలవలేకపోయాడు. తిరిగి హైదరాబాద్ కు చేరుకొని కొద్ది రోజులు బీజేపీలో చేరాడు. తర్వాత కోట్ల రూపాయలు ఫండింగ్ చేస్తానంటూ టీడీపీ, వైసీపీ ముఖ్యనేతలతో లాబీయింగ్ చేశాడు. కానీ అవేవి పని చేయలేదు. దీంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగితే డిపాజిట్ కూడా రాలేదు. 2019, 2024 ఎన్నికల్లో దాదాపు 150 కోట్ల రూపాయలు ఖర్చు చేశాడు సుధాకర్. అప్పటివరకు తాను సంపాదించిన దానితో పాటు ప్లాట్ల పేరుతో జనం నుంచి వసూలు చేసిన డబ్బును కూడా ఎన్నికలలో ఖర్చు పెట్టేసాడు. దీనితో ఇంకేముంది జనం ముందు దోషిగా నిలబడ్డాడు. పసుపులేటి సుధాకర్ పై గతంలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ నయీంకి బినామిగా పని చేశాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అలాగే కొందరు ప్రముఖ రాజకీయ నేతలతో సన్నిహిత సంబంధాలను అడ్డం పెట్టుకొని త్రిపురా కన్‌స్ట్రక్షన్స్ కంపెనీని ఏర్పాటు చేశాడు. అయితే ప్లాట్ల విక్రయాల్లో జనం నెత్తిన కుచ్చుటేపి పెట్టేసాడు. దీంతో లబోదిబో అంటున్నారు బాధితులు.






# ప్రజాపాలన ప్రత్యేక లోగో ఆవిష్కరించిన ప్రభుత్వం

**హైదరాబాద్,మార్చి5:** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోగోను ప్రభుత్వం ఆవిష్కరించింది. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగనున్నారు. మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లకు ఇటీవలే సిఎం నిర్దేశం చేశారు.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# 2027 కల్లా నాంపల్లి స్టేషన్ ఆధునీకరణ

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, మార్చి 5:** హైదరాబాద్ నాంపల్లి రైల్వే స్టేషన్‌ను 2027 చివరికల్లా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ తరహాలో ఆధునిక హంగుల్నీ కల్పిస్తామని వెల్లడించారు. నాంపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులపై అధికారులతో ఆయన సమీక్షించారు. తొలి దశలో రూ.327 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, దశల వారీగా స్టేషన్ రూపు రేఖలే మారుస్తామని స్పష్టం చేశారు. నాంపల్లి రైల్వేస్టేషన్ నుంచి మెట్రో స్టేషన్‌కు స్కై వాక్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే సికింద్రాబాద్ ఆధునీకరణ పనులు జోరుగా సాగుతున్నాయని అన్నారు. అలాగే చర్లపల్లిని అత్యాధునకంగా తయారు చేశామని అన్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులు సాగుతున్నాయని అన్నారు.

# ఖమేనీ మృతికి భారత్ సంతాపం

## రాయబార కార్యాలయంలో విక్రమ్ మిస్రీ సంతకం


**న్యూఢిల్లీ, మార్చి 5:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతికి భారత్ సంతాపం తెలిపింది. ఈ మేరకు ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయానికి వెళ్లిన భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ భారత్ తరఫున సంతాప సందేశాన్ని రాశారు. అనంతరం ఇరాన్ రాయబారితో మిస్రీ మాట్లాడారు. ప్రస్తుతం ఇరాన్‌లో నెలకొన్న పరిస్థితులపై వారు చర్చించారు. ఇటీవల ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు దాడిచేసి ఆ దేశపు సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని హతమార్చాయి. దాంతో పొరుగు దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై, ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. దాడులు, ప్రతిదాడులతో మధ్యప్రాచ్యం దద్దరిల్లుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ ప్రపంచదేశాలకు చమురు సరఫరాలో జీవనాడి లాంటి హార్మూజ్ జలసంధిని మూసివేసింది.

# ఏసీబీకి చిక్కిన జీహెచ్ఎంసీ ఉద్యోగి

**హైదరాబాద్, మార్చి 5:** జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో అకౌంట్ సెక్షన్ విభాగంలో ఎగ్జామినర్‌గా పనిచేస్తున్న సూర్య వంశీ సంతోష్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సిటీ రేంజ్ 2 ఏసీబీ అధికారులు కార్యాలయంపై మెరుపు దాడి చేసి రూ.35 వేలు లంచం తీసుకున్న ఎగ్జామినర్‌ను పట్టుకున్నారు.రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతులను ఉన్నతాధికారులకు పంపాలని కోరగా అందుకు రూ.40 వేలు డిమాండ్ చేసి రూ.35వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి ఎగ్జామినర్‌ను పట్టుకుని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరుచగా జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

# మంగపేటలో 39 డిగ్రీలు నమోదు

**హైదరాబాద్, మార్చి 5:** తెలంగాణలో భానుడు భగభగమంటున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మంలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని, వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.



సంపాదకీయం

# అభివృద్ధి అంటే విధ్వంసం కాదు!

## మూసీ ప్రక్షాళనలో మానవీయ కోణం ఏది?

## నివాస హక్కులను కాలరాయడం అప్రజాస్వామికం


**స్వాతంత్ర్యం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా, నేటికీ సామాన్యుడి సొంతింటి కల ఒక అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. ప్రజల పన్నులతో నడిచే ప్రభుత్వాలు ప్రజాక్షేమం కంటే 'అభివృద్ధి' అనే ఆకర్షణీయమైన పదం వెనుక దాగి ఉన్న కార్పొరేట్ ప్రయోజనాలకే పెద్దపీట వేయడం శోచనీయం. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో చర్చనీయాంశంగా మారిన మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది. నదిని ప్రక్షాళన చేయడం, కాలుష్యాన్ని తరిమికొట్టడం అనేది నగరవాసులందరి ఆకాంక్షే అయినప్పటికీ, ఆ పేరుతో వేలాది మందిని నిరాశ్రయులను చేయడం ఏ రకమైన పాలన అని మేధావులు ప్రశ్నిస్తున్నారు.**

అధికారం కోసం అడ్డదారులు తొక్కడం, తాయిలాలతో ఓట్లు దండుకోవడం పరిపాటిగా మారిన నేటి రోజుల్లో, ఒక ప్రభుత్వానికి మరో ప్రభుత్వానికి తేడా లేకుండా పోతోంది. గతంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో గ్రామాలకు గ్రామాలను ఖాళీ చేయించి, రైతులను రోడ్డున పడేసిన తీరును తెలంగాణ సమాజం ఇంకా మర్చిపోలేదు. ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరుతో అదే రకమైన అరాచకానికి తెరలేపడం ఆందోళనకరం. అహ్మదాబాద్‌లో పటేల్ విగ్రహం కంటే ఎత్తైన గాంధీ విగ్రహాన్ని మూసీ తీరాన నెలకొల్పాలన్న ప్రభుత్వ ఆశయం గొప్పదే కావచ్చు, కానీ వేలాది మంది పేదల గూడు చెడగొట్టి నిర్మించే విగ్రహం ఆ మహాత్ముడి ఆశయాలకే తూట్లు పొడవడం కాదా?

మూసీ నది వెంట దశాబ్దాలుగా నివసిస్తున్న ప్రజలకు ఈ మట్టితో, ఆ ఇళ్లతో విడదీయలేని అనుబంధం ఉంది. వారిని బలవంతంగా ఖాళీ చేయించే ముందు ప్రభుత్వం కొన్ని ప్రాథమిక ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న పాలకులు, ఈ పేదలకు ఎక్కడ భూమి ఇస్తారు? ఇల్లు కోల్పోయిన వారికి ఇచ్చే పునరావాసం కేవలం 'ఇందిరమ్మ ఇళ్లు' అనే చిన్న గదులకే పరిమితమా? పునరావాసం అంటే కేవలం ఒక పైకప్పు ఇవ్వడం కాదు; అక్కడ వారికి ఉపాధి, విద్యా, వైద్య సదుపాయాలు కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యతే.

ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల పేరుతో అర్ధరాత్రి ప్రజలను తరిమికొట్టిన ఘటనలు ప్రభుత్వ నిరంకుశత్వానికి అద్దం పడుతున్నాయి. మూసీ ప్రాజెక్టు నిజంగానే ప్రజల కోసమే అయితే, అందులో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. "భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు" అనే స్పష్టమైన హామీతో పాటు, పూర్తిస్థాయి మౌలిక వసతులతో కూడిన కాలనీలను ముందే నిర్మించి చూపాలి. ఒక నివాసాన్ని కూల్చడం సులభం, కానీ ఛిన్నాభిన్నమైన ఒక సమాజాన్ని మళ్లీ నిర్మించడం కష్టసాధ్యం. పాలకులు తమ 'అభివృద్ధి' దాహాన్ని పేదల కన్నీళ్లపై తీర్చుకోకుండా, మానవీయ కోణంలో ఆలోచించి అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





# తగ్గేదే లేదంటున్న ఇరాన్

## ఇజ్రాయిల్, అమెరికాకు దీటుగా జవాబు

- మిస్సైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్
- చైనా సహకారంతోనే అంటూ.. అంతర్జాతీయ కథనాలు



**టెహ్రాన్, మార్చి 5:** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న విధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు. అయితే.. దశాబ్దాలుగా ఆ దేశం ఎంతో కృషిచేసి ఇంత భారీఎత్తున ఆయుధ సామగ్రిని నిర్మించుకుంది. మరి ఆ దేశం ఆయుధగారాన్ని పెంచుకోవడంలో చైనా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా స్పష్టమవుతోంది. ఆ మీడియా నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ముందే ఇరాన్‌కు చైనా ఆయుధాలను సరఫరా చేసినట్టు తెలుస్తోంది. వీటిలో ఆయుధాల్లో షాహిద్ క్లాస్ కామికేజ్ డ్రోన్ల నుంచి ఫత్తాహ్ క్లాస్ హైపర్‌సోనిక్ మిసైల్స్ వరకు ఇరాన్ భద్రతా వ్యూహంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి శత్రు దేశాలపై దాడిచేయగల సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉంటాయి. అయితే.. ఇరాన్ ఈ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవడంలో చైనా పాత్ర ఎంతమేర ఉందనేదానిపై స్పష్టత లేదు. ఇక.. గత శుక్రవారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడిచేసి.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత ఇరాన్‌కు ప్రమాదకర ఆయుధాలను, అదనపు రక్షణ ఎలా పొందాలో చైనా వివరించిందని మధ్యప్రాచ్యంలోని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఇదిలా ఉండగా.. చైనా తయారుచేసిన సీఎం 302 యాంటీ షిప్ క్షిపణుల కొనుగోలుపై ఇరాన్-చైనా ఒప్పందం చేసుకోవాలనుకున్నట్టు రాయిటర్స్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఇరాన్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆయుధాలలో ఎక్కువ భాగం ఆ దేశంలోనే ఉత్పత్తి అయినవే అయినప్పటికీ.. వాటిలో చాలావరకు చైనా పాత డిజైన్ల ఉత్పత్తులు లేదా చైనా తయారీ భాగాలపై ఆధారపడి ఇరాన్ రూపొందించుకుని ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. కొన్నేళ్లుగా ఇరాన్ ఆయుధగార నిర్మాణంలో చైనా కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ దేశం సాయంలేకుండా.. ఇరాన్ ఇంత పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్ల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అసాధ్యమని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. కాగా.. ఇరాన్‌కు1979-1989 కాలంలో తొలిసారి ఆయుధాలు సరఫరా చేసింది చైనా. పశ్చిమ దేశాలు విధించిన ఆయుధ నిషేధాల నడుమ 1986లో హై 2, సీ 801 యాంటీ షిప్ వ్యవస్థలను నాడు చైనా సరఫరా చేసింది. ఇరాన్‌కు చైనా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుల్లో ఒకటని స్టాక్‌హోమ్ పీస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. విమానాలు, క్షిపణులు, తుపాకీ వ్యవస్థలు సహా రక్షణ పరికరాలను అందించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. 2005లో ఇంటర్నేషనల్ ఆటోమిక్ ఎనర్జీ ఏజెన్సీ ఇరాన్ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం పాటించలేదనే కారణంగా ఇరాన్‌కు చైనా ఆయుధ సామగ్రి సరఫరాను నిలిపివేసింది. అమెరికా ఆంక్షలు చైనా ఆయుధ విక్రయాలను మరింత నియంత్రించాయి.

# అమెరికా మరో దుస్సాహసం

## అణు వార్‌హెడ్ క్షిపణి పరీక్ష

**వాషింగ్టన్, మార్చి 5:** పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నడుమ అమెరికా భారీ అణు సామర్థ్యం గల క్షిపణి పరీక్ష నిర్వహించడం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అమెరికా సైన్యం కాలిఫోర్నియా తీరంలో ఉన్న వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి శక్తిమంతమైన మినిట్‌మ్యాన్-3ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ పరీక్షను అమెరికా సాధారణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిందని అధికారులు వెల్లడించారు. ఈ క్షిపణి పరీక్ష సాంటా బార్బరా సమీపంలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నిర్వహించారు. ఈ ప్రయోగంలో నిరాయుధ రాకెట్‌ను ఉపయోగించినట్లు అమెరికా అధికారులు తెలిపారు. ప్రయోగించిన క్షిపణి పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న మార్షల్ ఐస్ ల్యాండ్ సమీపంలోని లక్ష్యాన్ని కచ్చితంగా తాకినట్లు అమెరికా స్పేస్ ఫోర్స్ వెల్లడించింది. మినిట్‌మ్యాన్-3 క్షిపణి అమెరికా రక్షణ వ్యవస్థలో కీలక భాగమని అధికారులు తెలిపారు. ఈ క్షిపణి అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లగల సామర్థ్యం కలిగి ఉంటుంది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో హిరోషిమాపై పడేసిన అణుబాంబుల కంటే 20 రెట్లు శక్తివంతమైన వార్‌హెడ్‌లను మోయగల క్షిపణి అని అధికారులు చెబుతున్నారు. అమెరికా ఎయిర్‌ఫోర్స్ ప్రకారం.. ఈ పరీక్ష పూర్తిగా రక్షణాత్మక ప్రయోజనాల కోసం నిర్వహించిందని అధికారులు తెలిపారు. క్షిపణి వ్యవస్థ కచ్చితత్వం, ప్రభావం, సిద్ధంగా ఉండే చర్యలను పరీక్షించడం ప్రధాన లక్ష్యమని అధికారులు వివరించారు. అలాగే వివిధ మిషన్ ప్రొఫైల్స్ ద్వారా మినిట్‌మ్యాన్-3 వ్యవస్థ పనితీరును మెరుగుపరచడానికి ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమెరికా భూమి ఆధారిత అణు దాడి వ్యవస్థ సిద్ధతను నిర్ధారించుకోవడమే ఈ పరీక్ష ముఖ్య ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు.



అంతర్జాతీయ భద్రతా పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో రక్షణ వ్యవస్థలు ఎప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల అమెరికా, ఇజ్రాయెల్‌లు కలిసి ఇరాన్‌పై దాడులు చేసిన నేపథ్యంలో ఈ క్షిపణి పరీక్ష జరగడం ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీసింది. అయితే ఈ పరీక్షకు ఆ ఘటనలతో ప్రత్యక్ష సంబంధం లేదని అమెరికా స్పష్టం చేసింది.



# అమెరికా కోసం భారత నావికాదళం

## అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్

## వార్తలను తిప్పికొట్టిన భారత ప్రభుత్వం

**న్యూఢిల్లీ, మార్చి 5:** మధ్యప్రాచ్యంలో కొన్ని రోజులుగా భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా నావికాదళం భారత నౌకలను ఉపయోగిస్తోందంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారాలను కేంద్రం ఖండించింది. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ ఇటీవల ఓ ఛానల్ ఇంటర్వ్యూ సందర్భంగా మాట్లాడుతూ.. 'గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలపై ఒత్తిడి పెరగడంతో మా నావల్ బేస్‌లు ధ్వంసమయ్యాయి. మా నౌకాశ్రయ సదుపాయాలూ ధ్వంసమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము భారత్, ఆ దేశానికి చెందిన నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇది సరైన మార్గం కాదు. అయినప్పటికీ పరిస్థితుల ప్రభావం కారణంగా అలా చేయక తప్పడం లేదు' అని మాక్‌గ్రెగర్ అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో ఈ వివాదం చెలరేగింది. దీనిపై స్పందించిన కేంద్ర విదేశాంగ శాఖ ఫ్యాక్ట్‌చెక్ విభాగం.. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఖండించింది. 'భారత పోర్టులు అమెరికా దాడులకు ఉపయోగిస్తున్నాయన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు' అని 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. నిర్ధారణ లేని సమాచారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దని హెచ్చరించింది.

# ఇరాన్ యుద్ధంలో చిక్కుకున్న భారతీయులు

## గల్ఫ్‌లో 23 వేల మంది చిక్కుకున్నట్లు కథనాలు

**న్యూఢిల్లీ, మార్చి 5:** ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ ప్రాంతంలో 23 వేల మంది భారతీయులు చిక్కుకుపోయినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్, అమెరికా దేశాలు దాడులకు దిగడంతో మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. ఆ జలాల్లో ప్రయాణించే నౌకలపై దాడులు తప్పవని హెచ్చరించింది. దీంతో, ముడి చమురు రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న పలు ఆయిల్ ట్యాంకర్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆయిల్ ట్యాంకర్‌లపై జరిగిన దాడుల్లో కొందరు మరణించారు. వీరిలో ఇద్దరు భారతీయులు ఉన్నట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఇక భారత్ జెండాలతో ప్రయాణిస్తున్న 36 నౌకలు కూడా అక్కడి జలాల్లో నిలిచిపోయాయి. వీటిల్లో అధిక శాతం ముడి చమురు రవాణా నౌకలేనని తెలుస్తోంది. వీటితో పాటు కొన్ని కమర్షియల్ కార్గో, ఎల్‌పీజీ గ్యాస్‌ను తరలించే నౌకలు కూడా ఉన్నాయి. ఏడు నౌకలను స్వయంగా ప్రభుత్వ రంగ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్నట్టు సమాచారం. హోర్ముజ్ జలసంధికి పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో భారత్ జెండాలు ఉన్న 12 నౌకలు, తూర్పు వైపున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో మరో 24 నౌకలు ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు, సౌదీ అరేబియాకు సమీపంలోని ఎర్రసముద్రంలో భారత జెండాలున్న నౌకలు లేవని సమాచారం. రెండు నౌకలు మాత్రం ప్రస్తుతం గల్ఫ్ ఆఫ్ ఏడెన్ జలాలను దాటుతున్నాయట. ఈ నౌకల్లో సుమారు 1,074 మంది భారతీయులు ఉన్నారట. యుద్ధ వాతావరణం నెలకొన్న ప్రాంతాల్లో పరిస్థితిని భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. ఆయా ప్రాంతాల్లోని నౌకలను జాగ్రత్తగా గమనిస్తోంది. అక్కడ ఇరుక్కుపోయిన భారతీయ సిబ్బందితో చర్చిస్తోంది. భారతీయ జెండాలు, సిబ్బంది ఉన్న నౌకల భద్రత కోసం పలు చర్యలు తీసుకుంటోంది. ఈ దిశగా మంగళవారం కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు.



# కల్తీ పాపం వైఎస్సార్సీపీదే

తిరుమల లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ జరిగినట్లు నివేదికలన్నీ చెబుతున్నా వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళన మధ్యే కల్తీ నెయ్యిపై శాసనమండలిలో మంత్రి ప్రకటన చేశారు. అనంతరం చర్చ ముగిసినట్లు ప్రకటించిన ఛైర్మన్ సభను రేపటికి వాయిదా వేశారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యిపై శాసనమండలిలో వాడీవేడీ చర్చ తర్వాత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటన చేశారు. హిందూ మత విధ్వంసమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలన సాగిందని మంత్రి ధ్వజమెత్తారు. నెయ్యి కల్తీకి పాల్పడిన నాటి పాలకులు ఆ విషయాలను బయటపెట్టే నివేదికలను తొక్కిపెట్టారని ఆరోపించారు. సీబీఐ నేతృత్వంలో సుప్రీంకోర్టు నియమించిన సిట్ కల్తీ విషయాన్ని నిర్ధారిస్తే కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. వారు ఐదేళ్లు చేసిన పాపాలే శాపాలై 11 సీట్లకు పరిమితమైనా ఆ పార్టీ తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తిరుమల పవిత్రతను దెబ్బతీసింది జగనే**

మండలి ఛైర్మన్?ను అవమానిస్తున్నారంటూ సభలో వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళనకు దిగారు. ఈ సందర్భంలో మాట్లాడిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తాను క్రిష్టినన్ కాదు హిందువుని అంగీకరించినందుకు మండలి ఛైర్మన్?పై సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టి దుష్ప్రచారం చేస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఛైర్మన్?ను అవమన పరిచేలా విపరీతంగా ట్రోలింగ్ చేస్తూ కించపరుస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో తనపై ప్రచారంపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తానని కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరతానని ఛైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అచ్చెన్నాయుడు వైఎస్ జగన్ నూటికి వెయ్యి శాతం క్రిష్టియన్ అని తాను మాట్లాడి 24 గంటలైనా ఇంకా ఎందుకు క్రిష్టియన్ కాదని చెప్పలేదని ప్రశ్నించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసింది వైఎస్ జగనే అని ధ్వజమెత్తారు. వాస్తవాలు హిందూ సమాజానికి తెలుస్తాయని సంబంధం లేని అంశాలపై సభలో గొడవ చేస్తున్నారని దుయ్యబట్టారు. 2 బిల్లులకు మండలి ఆమోదం: కళంకిత ఆరోపణలు ఎదుర్కొంటున్న టీటీడీ బోర్డు ఛైర్మన్?ను తొలగించాలని శాసన మండలిలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. సభ ప్రారంభం కాగానే ఈ అంశంపై చర్చించాలని వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, భరత్ వాయిదా తీర్మానం ఇచ్చారు. ఆ వాయిదా తీర్మానాలను మండలి ఛైర్మన్ తిరస్కరించారు. శాసనసభలో ఆమోదం పొందిన 2 బిల్లులకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ అగ్నిమాపక సేవల సవరణ బిల్లు 2026కు మండలి ఆమోదించింది. ఏపీ జన విశ్వాస్ సవరణ బిల్లు 2026కు మండలి ఆమోద ముద్ర వేసింది.

# రీ లొకేషన్ కోసం ప్రత్యేక పాలసీ

-మొదటిపేజీ తరువాయి

అడ్డంగా ఉన్నాయంటూ వందేళ్లకు పైబడిన చెట్లను కొట్టేయడం ఆవేదన కలిగిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా ప్రస్తావించారు. వృక్షాలను కొట్టేయకుండా వేరే దగ్గర వాటిని మళ్లీ నాటితే చిగురిస్తాయని ఈ విధంగా తన నియోజకవర్గంలో చేశామని తన అనుభవాన్ని పంచుకున్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రహదారుల విస్తరణ కోసం వందేళ్లకు పైగా వయ-సున్న వృక్షాలు తొలగించాల్సి రావటం తనను బాధిస్తుందన్నారు. అందుకే వాటిని సురక్షితంగా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రత్యేక పాలసీ తీసుకు రానున్నట్లు వెల్లడించారు. వందల ఏళ్ల వయసున్న చెట్లను తొలగించడం నాకు కూడా చాలా బాధగా అనిపిస్తుంది. రోడ్డు పునరుద్ధరణలో అటువంటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపడతాం. గౌరవ సభ్యులు ప్రస్తావించిన జిల్లా పరిషత్?ల ఏర్పాటు వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేస్తాం. అలాగే మొక్కలకు జియో టాగ్?లు పెట్టే ఏర్పాటు చేస్తున్నాం. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ దిశగా తీసుకునే చర్యల గురించి పూర్తి వివరాలు మీకు తెలియజేస్తాం.?

వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి: నెలరోజుల్లోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుంద న్నారు. స్థానిక ఎన్నికల లోపే కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైన కూడా దృష్టి పెడతామని అన్నారు. జియో ట్యాగింగ్ ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్? కల్యాణ్? చెప్పారు.

# జనాభా తగ్గితే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ (టీఎఫ్ఆర్) ప్రమాదకర స్థాయిలో 1.5కి పడిపోయిందని సీఎం గణాంకాలతో సహా వివరించారు. ఇదే ధోరణి కొనసాగితే దక్షిణాది రాష్ట్రాల్లో నెగెటివ్ గ్రోత్ నమోదవుతుందని, భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) జరిగితే రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకునే జనాభా నిర్వహణ విధానాన్ని తెరపైకి తెచ్చామన్నారు. గతంలో మాల్తూషియన్ థియరీ ప్రకారం జనాభా విపరీతంగా పెరిగితే ప్రకృతి వైపరీత్యాలు, కరవు కాటకాలు వస్తాయనే భయం ఉండేదని, అందుకే ఆనాడు కఠినమైన జనాభా నియంత్రణ చర్యలు చేపట్టామని చంద్రబాబు గుర్తు చేశారు. 96-97 ప్రాంతంలో ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ కోసం 'బ్రేక్ సైలెన్స్' అంటూ ప్రచారాలు నిర్వహించామని, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక విప్లవం, కుటుంబ నియంత్రణ చర్యలతో సామాజికంగా ఎన్నో విజయాలు సాధించామని తెలిపారు. అయితే, నాడు తీసుకున్న ఆ చర్యల ఫలితంగా ఇప్పుడు పరిస్థితి పూర్తిగా తారుమారైందని, ప్రస్తుతం జనాభా తగ్గుదల అనేది కొత్త సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పుడు ఒకరు వద్దు.. ఇద్దరు ఒకే.. ముగ్గురు ముద్దు" అనే కొత్త నినాదాన్ని తీసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని చంద్రబాబు పేర్కొన్నారు. చైనా కేవలం ఒక్క సంతానం విధానంతో ఇప్పుడు వృద్ధాప్య జనాభాతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటోందని ఉదహరించారు. ఈ క్రమంలోనే కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' పథకం వర్తింపజేస్తామని ప్రకటించారు. కుటుంబంలో ఎక్కువ మంది సభ్యులు ఉండేలా, మైక్రో ఫ్యామిలీస్ స్థానంలో ఉమ్మడి కుటుంబాల వ్యవస్థను ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాల్లో మార్పులు చేస్తామన్నారు. పెద్ద కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎక్కువ ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో వస్తున్న మార్పులపైనా సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బాల్య వివాహాలు సమస్యగా ఉండేవని, ఇప్పుడు ఆలస్యంగా వివాహాలు చేసుకోవడం వల్ల సంతానలేమి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. యాంత్రిక జీవనం వల్ల మానసిక ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయని అన్నారు. పేదలు, గిరిజనుల్లో జననాల రేటు బాగానే ఉన్నా, ఆర్థికంగా స్థిరపడిన కుటుంబాల్లో (ఏపీఎల్) పిల్లలను కనడం తగ్గిపోయిందని విశ్లేషించారు. ప్రపంచంలో మహిళలకు అత్యంత గౌరవం ఇచ్చే దేశం భారతదేశనని, ఎన్డీయే హయాంలోనే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయని గుర్తు చేశారు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి ఆర్థికంగా ఆదుకున్నారని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దూరదృష్టితో ఈ పాపులేషన్ పాలసీని తీసుకువస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగు జాతి శక్తిమంతంగా నిలవాలంటే ఏపీ జనాభా 5 కోట్లకు తగ్గకుండా నిర్వహించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రాబోయే 30-40 ఏళ్లలో సమాజంలో సుస్థిరత, సంపద సృష్టి జరగాలంటే ఇప్పుడే సరైన పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ పాలసీపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి, అవసరమైన మార్పులతో పకడ్బందీగా అమలు చేస్తామని, ఈ చారిత్రక సంకల్పానికి ప్రజలందరూ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

## ఏపీలో జననాల రేటు దారుణంగా పడిపోతోంది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అత్యంత కీలకమైన 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' (జనాభా నిర్వహణ) విధానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ శాసనసభలో కీలక ప్రకటన చేశారు. దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఫ్యామిలీ ప్లానింగ్' విధానం నుంచి ఇకపై 'పాపులేషన్ కేర్' వైపు దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సిద్ధం చేసిన ముసాయిదా పాలసీని సభలో ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో జననాల రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేట్ - టీఎఫ్ఆర్) ఆందోళనకరంగా పడిపోతోందని ముఖ్యమంత్రి గణాంకాలతో సహా వివరించారు. 1993లో 3.0గా ఉన్న ఫెర్టిలిటీ రేటు ప్రస్తుతం 1.5కు పడిపోయిందని తెలిపారు. జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ వంటి దేశాల్లో ఏర్పడిన క్లిష్ట పరిస్థితులే ఇప్పుడు ఏపీలోనూ కనిపిస్తున్నాయన్నారు. జననాల రేటు ఇలాగే వేగంగా తగ్గిపోతే భవిష్యత్తులో పనిచేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయి, ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇద్దరు పిల్లల కంటే తక్కువ ఉన్నవారికి రాజకీయ ప్రాతినిధ్యం దక్కదేమో అని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇప్పుడు జోక్యం చేసుకోకపోతే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రస్తుత గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని, ఈ ధోరణి ఇలాగే కొనసాగితే 2047 నాటికి మన జనాభాలో 23 శాతం మంది వృద్ధులే ఉంటారని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం 'ఐదు అంచెల లైఫ్ సైకిల్' విధానాన్ని తెరపైకి తెచ్చినట్లు వెల్లడించారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని అనే ఐదు పిల్లర్ల ద్వారా మహిళ గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మహిళల లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగా ఉందని, దీనిని 59 శాతానికి పెంచగలిగితే రాష్ట్ర జీఎస్డీపీ 15 శాతానికి చేరుతుందని అంచనా వేశారు. సంతానోత్పత్తి సమస్యలతో బాధపడే దంపతులను ఆదుకునేందుకు 'మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నట్లు సీఎం తెలిపారు. ఇందులో భాగంగా పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్) పద్ధతిలో తక్కువ ఖర్చుతో లేదా సబ్సిడీపై ఐవీఎఫ్ సేవలు అందించే ఆలోచనలో ఉన్నామన్నారు. అలాగే అనవసర సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం, ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజ్ గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తీసుకురావడం ఈ పాలసీ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ముసాయిదా పాలసీని ప్రజల ముందు ఉంచుతున్నామని, దీనిపై రాబోయే నెల రోజుల పాటు విస్తృత చర్చ జరగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అందరి అభిప్రాయాలు స్వీకరించిన తర్వాతే దీనికి తుది రూపం ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఒకట్రెండు రోజుల్లో లొంగిపోనున్న మావోయిస్టులు

సాయుధ మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఒకట్రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు లొంగిపోనున్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇది అతి పెద్ద లొంగుబాటు కానుందని సమాచారం. 100 మందికి పైగా మావోయిస్టులు జనజీవనస్రవంతిలో కలవనుండగా వారిలో పీఎల్?జీఏ కేడర్‌తో పాటు అగ్రనేతల అంగరక్షకులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.దాదాపు వంద మందికి పైగా సాయుధులు పోలీసులు సమక్షంలో జనజీవన స్రవంతిలో కలవడంతో పాటు 60కి పైగా ఆయుధాలను అప్పగించనున్నట్లు సమాచారం. 2002లో ఉమ్మడి రాష్ట్రంలో జనశక్తి కరీంనగర్ జిల్లా కార్యదర్శి రణధీర్ నేతృత్వంలో 46 మంది నక్సలైట్లు లొంగిపోవడమే ఇప్పటివరకు ఉన్న రికార్డు. గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పదుల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయినా వారంతా మిలిటెంట్లు, సానుభూతిపరులు మాత్రమే ప్రస్తుతం లొంగిపోనున్నది. మావోయిస్టు పార్టీలో కీలకమైన మిలిటరీ శిక్షణ పొందిన పీఎల్?జీఏ కేడరే కావడంతో ప్రాధాన్యం సంతరించుకొంది.

ఇటీవలే మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీతో పాటు అగ్రనేతలు మల్లా రాజిరెడ్డి ఎలియాస్ సంగ్రామ్, బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్, నూనె నర్సింహారెడ్డి ఎలియాస్ గంగన్నల లొంగుబాటు ద్వారా మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణలో పట్టు నిరూపించుకున్న తెలంగాణ పోలీసులు తాజాగా జరగనున్న లొంగుబాటుతో తమదైన ముద్రను సొంతం చేసుకోనున్నారు. లొంగిపోనున్న సాయుధ మావోయిస్టుల్లో పై నలుగురు అగ్రనేతలకు అంగరక్షకులుగా వ్యవహరించిన సాయుధులతో పాటు కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కేడర్ ఉన్నారు. తెలంగాణ, చత్తీస్‌గఢ్ రాష్ట్ర కమిటీ సౌత్‌బస్తర్ కమిటీలకు నేతృత్వం వహించిన వారూ ఉన్నారు. వీరిలో సింహభాగం చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారే ఉన్నారు.

ఆపరేషన్ కగార్ ఉధృతమైన నేపథ్యంలో 2024 ఆగస్టులో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు గణపతి, బస్వరాజ్, దేవీ సహా అందుబాటులో ఉన్న కేంద్రకమిటీ సభ్యులు సమావేశమై కీలక తీర్మానం చేసుకున్నారు. చత్తీస్‌గఢ్ అడవుల్లో ఉన్న మావోయిస్టు కేడర్ అర్బన్ షెల్టర్లకు వెళ్లి తలదాచుకోవాలని



నిర్ణయించుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధించిన 2026 మార్చి 31 డెడ్లైన్ గడువు ముగిసిన తర్వాత దండకారణ్యానికి తిరిగి వచ్చి తదుపరి కార్యాచరణపై సమీక్షించుకోవాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు మావోయిస్టులు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి తలదాచుకున్నారు. అనంతర పరిణామాల్లో అక్కడి పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. మరోవైపు తెలంగాణాలోని ములుగు, ఆసిఫాబాద్ అడవుల్లోనూ పలువురు మావోయిస్టులు రోజుల తరబడి మకాం వేశారు. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల క్రితం ఆసిఫాబాద్ అడవుల్లో 20మందికి పైగా మావోయిస్టుల కదలికలు గుర్తించిన నిఘావర్గాలు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. గ్రేహౌండ్స్ దళాలతో కలిసి కూంబింగ్ చేసిన క్రమంలో.. మావోయిస్టుల ఆచూకీ లభించడంతో గంటలపాటు సంప్రదింపులు జరిపిన అనంతరం వారిని లొంగిపోయేలా చేశారు. తాజాగా వారి లొంగుబాటు చూపించనున్నట్లు తెలిసింది.

జనజీవన స్రవంతిలో 591 మంది మావోయిస్టులు : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. రాష్ట్రంలో ఈమధ్య అజ్ఞాతాన్ని వీడి బయటకు వచ్చిన మావోయిస్టు నాయకుల విషయం కూడా చర్చకు వచ్చింది. మిగిలిన మావోయిస్టు నాయకుల లొంగుబాటు, వారి పునరావాసం సంబంధించిన విషయాలను సీఎం ఈ సమావేశంలో వివరించారు. రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో గణనీయమైన మార్పులు వచ్చాయని మొత్తం 591 మంది మావోయిస్టులు తెలంగాణ రాష్ట్రంలో ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిసిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కాలంలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా సాధారణ జీవితం గడిపేందుకు ముందుకు రావడం శుభపరిణామమని, వీరందరికీ ప్రభుత్వం తరపున కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు కేంద్రం అందించే మద్దతు గురించి కూడా చర్చించారు.

# 8న ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

-మొదటిపేజీ తరువాయి

సంధ్యారాణి సమావేశం నిర్వహించారు. అమరావతిలోని పేరెడ్స్ గ్రౌండ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ వేడుకలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు



తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబునాయుడు హాజరు కానున్నారన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మేలు కలిగేలా పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టనున్నారన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలు తీర్చిదిద్దే క్రమంలో పలు ఒప్పందాలు చేసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. సీఎం సమక్షంలో 36 ఒప్పందాలు చేసుకోబోతున్నట్లు వెల్లడించారు. డ్వాక్రా మహిళలతో ల్యాప్ టాప్ బ్యాగులు, క్యారీ బ్యాగులు, రెడీ మేడ్ దుస్తుల తయారీకి శిక్షణివ్వడదానికి సెర్ప్ తో ఆప్కో ఒప్పందం చేసుకోనున్నట్లు తెలిపారు. సీఎం చేతుల మీదుగా నాలుగు ఎన్ఆర్ఎల్ఎం క్లస్టర్లను ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఎమ్మిగనూరు (కర్నూలు), చీరాల(బాపట్ల), రాజాం(విజయనగరం), పొందూరు(శ్రీకాకుళం)లో ఈ క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. మహిళా దినోత్స వేడుకల సందర్భంగా 23 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా డ్వాకా మహిళా సంఘాలకు రుణాలఅందజేయనున్నామన్నారు. మిల్లెట్ కార్ట్ లు 2, ఎగ్ కార్ట్ లు 5, రైతు బజారు వ్యాన్ 1, బొలెరో వాహనాలు రెండు, ఆటోలు 5, ట్రాక్టర్లు 5, ర్యాపిడో ద్విచక్ర వాహనాలు 5 మహిళ లబ్ధిదారులకు సీఎం చంద్రబాబునాయుడు అందజేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు, ఫ్రీ బస్, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలు అమలు చేశామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రధాన ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖా రాణి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్య కుమారి, సీఆర్డీయే అడిషనల్ కమిషనర్ భార్గవ్ తేజ, గుంటూరు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తమిళనాడుపై రోజా ఫోకస్

**తిరుపతి :** ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా గుర్తింపు పొందిన రోజా ఇప్పుడు తమిళంపై ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తున్నారు. ముఖ్యంగా అక్కడి డీఎంకే అధినేత స్టాలిన్ పుట్టినరోజు వేడుకలకు హాజరై సందడి చేశారు రోజా. డీఎంకేకు మద్దతుగా తన గళం వినిపించారు. సమాజంలో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న స్టాలిన్ సర్కార్ ను మరోసారి ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారుస్టాలిన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను రోజా ఆకాశానికెత్తారు. ముఖ్యంగా తమిళనాడులో మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రతినెలా వారి ఖాతాల్లో నేరుగా వెయ్యి రూపాయలు జమ చేయడం వంటి పథకాలు మహిళా సాధికారతకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఇదే తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీలో మహిళలకు నేరుగా నగదు అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు.తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని రోజా వ్యాఖ్యానించారు. ఇటీవల మహిళల ఖాతాల్లో ఒకేసారి ఐదు వేల రూపాయలు జమ చేయడంతో విపక్ష నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని తాను పూర్తిస్థాయిలో సమర్థిస్తున్నానని, దీనివల్ల కూలి పనులకు వెళ్లే పేద మహిళలకు, విద్యార్థులకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇంతటి గొప్ప మనసున్న నాయకుడిని తమిళ ప్రజలు భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించుకోవాలని, సంక్షేమ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధికి ప్రతిఫలంగా స్టాలిన్‌కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒకవైపు ఏపీ రాజకీయాల్లో చురుగ్గా ఉంటూనే, తమిళ గడ్డపై డీఎంకే తరపున రోజా గళం



విప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.యస్సార్ కాంగ్రెస్ పార్టీ తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా నిలవాలని చూస్తోంది. ఎందుకంటే తమిళనాడులో తెలుగు ప్రజలు అధికం. ఆపై రాయలసీమకు దగ్గరగా ఉంటుంది తమిళనాడు. ఈ క్రమంలో మరికొద్ది రోజుల్లో జరిగే ఎన్నికల్లో స్టాలిన్ పార్టీ గెలవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా కోరుకుంటుంది. కరుణానిధి ఉండే సమయంలో చంద్రబాబుతో ఆయనకు మంచి సంబంధాలు ఉండేవి. స్టాలిన్ విషయానికి వస్తే చంద్రబాబుతో మంచి సంబంధాలే కానీ.. కేంద్రంలో బిజెపితో టిడిపి ఉండడంతో స్టాలిన్ స్నేహానికి అడ్డంకిగా మారింది. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డితో మంచి సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు స్టాలిన్. ఈ నేపథ్యంలో తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం.బలం పెంచుకోవాలనుకుంటున్న బిజెపి.. తమిళనాడులో బలం పెంచుకోవాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు షేర్ పెరిగింది ఆ పార్టీకి. సీట్ల పరంగా ఒక్కటి కూడా రాకపోయినా ఓట్ల పరంగా మాత్రం మెరుగుపడింది. అందుకే ఈసారి మిత్రులతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఎట్టి పరిస్థితుల్లో అధికార పార్టీకి ధీటుగా నిలబడాలని చూస్తోంది. ఏ అవకాశాన్ని జారవిడుచుకోవడం లేదు.. ఇటువంటి పరిస్థితుల్లో ఆచితూచి వ్యవహరిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఏపీలో కూటమిపై విమర్శలు చేస్తుందే తప్ప.. కేంద్ర బిజెపిని పల్లెత్తు మాట అనడం లేదు. అయితే ఇప్పుడు తమిళనాడులో వైసిపి తీసుకున్న స్టాండ్ తో బిజెపి ఎలాంటి చర్యలకు దిగుతుందో చూడాలి. అయితే ఇప్పటివరకు కేంద్ర బిజెపి విషయంలో వైసీపీ సానుకూల నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. లోక్సభ స్పీకర్ ఎంపిక నుంచి పార్లమెంట్లో ప్రవేశపెట్టి పలు బిల్లుల వరకు మద్దతు తెలిపింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అటువంటిది తమిళనాడులో డీఎంకే కూటమికి మద్దతు అంటే సాహసంతో కూడుకున్న పని. అయితే అది రోజా స్వయంగా తీసుకున్న నిర్ణయమా? పార్టీ తీసుకున్న నిర్ణయమా? అన్నది తెలియాల్సి ఉంది. ఒకవేళ రోజా సొంతంగా నిర్ణయం తీసుకుంటే మాత్రం వైసీపీని ఇరకాటంలో పెట్టినట్టే..

## ప్రభుత్వ గిరిజన వాటర్ స్పోర్ట్స్ అకాడమిలో 2026-27 ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

● గిరిజన సంక్షేమ అధికారి నీలిమ

**మెదక్ మార్చి5( సమయం న్యూస్). :** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి బాల బాలికల కోసం బోయిన్పల్లి లో ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో కాయా కింగ్, కెనోయింగ్, రోయింగ్, ఫెన్సింగ్ తదితర వాటర్ స్పోర్ట్స్ లో గిరిజన బాల బాలికలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆ శాఖ జిల్లా అధికారిని వి. నీలిమ తెలిపారు. ఈ పాఠశాలలో 5వ తరగతిలోకి ప్రవేశానికి విధ్యార్థులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఇందులో బాల బాలికలకు ఎత్తు, బరువు, 30 మీ. ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6 నుండి 10 షటిల్ రన్, మెడిసిన్ బాల్ పుట్, 800 మీ. పరుగు పందెం, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, వర్టికల్ జంప్ పోటీలు నిర్వహించి, ప్రతిబ ఆధారంగా 5వ తరగతిలోకి తీసుకుంటారన్నారు. ఈ పాఠశాలలో ఇంగ్లీషు మీడియంలో 10 మంది బాలికలను 10 మంది బాలురను తీసుకుంటారన్నారు. శిక్షణ పొందే గిరిజన బాల బాలికలకు ఈ వాటర్ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రత్యేకమైన ఆహారం, వసతి, స్పోర్ట్స్ దుస్తులు, షూస్ ప్రత్యేక శిక్షణ ఇస్తారన్నారు. ఆసక్తి కలిగిన బాల బాలికలు 31-08-2026 నాటికి 9 నుండి 11 సంవత్సరముల లోపు వయసు కలిగి ఉండి ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న బాల బాలికలు అర్హులు. అని అన్నారు.ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులు రెండు (02) పాస్ పోర్టు సైజు ఫోటోలు, బోనఫైడ్, ఆధార్ కార్డు, కులము, ఆదాయ ధృవీకరణ పాత్రముల జిరాక్స్ సర్టిఫికెట్లు సంబంధిత ప్రధానోపాధ్యాయుడి సంతకంతో తేది. 12-03-2026 లోగా దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, రెండవ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్ 17, జిల్లా కలెక్టర్ ఆఫీస్ ప్రాంగణం, మెదక్ లో నిర్ణీత నమూనాలో సమర్పించాలన్నారు.

## కేజీబీవీలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

● విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**నిర్మల్ మార్చి5( సమయం న్యూస్) :** జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో అమలవుతున్న '99 రోజుల ప్రత్యేక ప్రణాళిక' క్షేత్రస్థాయి అమలును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పర్యవేక్షించారు. ఇందులో భాగంగా గురువారం తెల్లవారుజామునే స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న కలెక్టర్, విద్యార్థులతో కలిసి ఉదయపు అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలోని మెస్ నిర్వహణను పరిశీలించి, విద్యార్థులకు వడ్డిస్తున్న అల్పాహారం నాణ్యతను తనిఖీ చేశారు. రిజిస్టర్లు, స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి, వారికి అందుతున్న వసతులు, విద్యా బోధన, ఇతర సమస్యలపై ఆరా తీశారు. ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం ఉపాధ్యాయులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, విధి నిర్వహణలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా, సమయపాలన పాటించకపోయినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందాలని, అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ రాజు, అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ మార్చి5( సమయం న్యూస్) :** అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' పై మండల, జిల్లా స్థాయి అధికారులకు ఆయన ప్రత్యేక అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును మెరుగుపరచడం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల క్రోడీకరణ, అర్హుల ఎంపికలో పారదర్శకతతో నిర్వహించాలన్నారు. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించాలనీ, మండల, జిల్లా స్థాయి అధికారులు నిరంతరం సమన్వయంతో పనిచేసి, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాలనీ, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకుముందు జిల్లాలో జరిగిన అభివృద్ధి పనుల పురోగతిని విభాగాల వారీగా సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, జెడ్పి సీఈవో రవీందర్, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## "ది కెమిస్ట్రీ ఆఫ్ లైఫ్" పుస్తకావిష్కరణ నేడు

**హైదరాబాద్ మార్చి5( సమయం న్యూస్). :** ఉస్మానియా యూనివర్సిటీ కెమిస్ట్రీ ఫౌండేషన్, కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో వెనపల్లి భాస్కరరావు రచించిన ది కెమిస్ట్రీ ఆఫ్ లైఫ్ పుస్తకావిష్కరణ శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో నిర్వహించనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ కుమార్ మలుగరం గారు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. "ది కెమిస్ట్రీ ఆఫ్ లైఫ్" అనే ఈ పుస్తకం ఆత్మకథ. హైదరాబాద్‌లోని బయో-కెమికల్, ఫార్మాస్యూటికల్ (ఔషధ) రంగం సాధించిన వృద్ధిని వివరిస్తుంది. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చిన ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, తన కెరీర్‌లో ఎలా ఎదిగారు.. ఒక గొప్ప పరిశ్రమను ఎలా స్థాపించారు.. అనే విషయాలను ఈ పుస్తకం చాలా ఆసక్తికరంగా తెలియజేస్తుంది.

## పట్టణ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ మార్చి5( సమయం న్యూస్) :** పట్టణ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నిర్మల్ పట్టణంలోని బుధవార్ పెట్ 38 వ వార్డులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్, పలు వీధుల గుండా తిరుగుతూ, రోజువారీగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి వసతి, తదితర సౌకర్యాలు ఎలా ఉన్నాయో స్వయంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడుతూ, వారికి రోజు తాగునీరు అందుతుందో లేదో, పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారో లేదో వారిని అడిగి తెలుసుకున్నారు. వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయేమో అని అడిగారు. ఇండ్లలో తడి, పొడి చెత్తలను వేర-వేరుగా సేకరించి, చెత్త వాహనాలకు అందివ్వాలని పేర్కొన్నారు. చెత్తను బయట పారివేయరాదని సూచించారు. ఎవరికైనా సమస్యలు కలిగితే వెంటనే అధికారుల, కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అధికారులతో మాట్లాడుతూ, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ మెరుగైన మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లు దృష్టికి వస్తే వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వేసవికాలం ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతిరోజు తప్పనిసరిగా చెత్త వాహనాలను అన్ని వీధులలోకి తీసుకురావాలని వివరించారు. ప్రతిరోజు సమయానికి త్రాగునీరు సరఫరా చేయాలని తెలిపారు. అవసరమైన చోట డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మిస్తూ, అవసరమైన వాటికి మరమ్మతులు చేయాలని చెప్పారు. డ్రైనేజీలలో తీసిన పూడికల చెత్తను ఎప్పటికప్పుడు తీసివేయాలని తెలిపారు. ఈ వార్డు పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, తహసిల్దార్ రాజు, వార్డు కౌన్సిలర్ నాందేడపు అన్నపూర్ణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల భూదాన భూములపై సమగ్ర దర్యాప్తు చేయాలి

- ● జరిగిన దానికి మంత్రులు అధికారులు బాధ్యత వహించాలి
- ● వెలుగుమట్ల మాత్రమే కాదు ఉమ్మడి జిల్లాలో మొత్తం భూదాన భూముల వివరాల పై శ్వేత పత్రం ప్రకటించాలి
- ● బిజెపి రాష్ట్ర నాయకులు ప్రముఖ సర్జన్ డాక్టర్ శీలం పాపారావు డిమాండ్



**ఖమ్మం,మార్చి5:(సమయం న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన వెలుగుమట్ల భూదాన భూములలో తెల్లవారుజామున సుమారు నాలుగు వేలమంది పోలీసులను మోహరించి తీవ్రవాదులను ముట్టడించినట్టు అమాయక పేదలను ముట్టడించి వారీ ఇండ్లను ధ్వంసం చేసి , పేదల ను తరిమి వేసిన కుతంత్రంలో జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులే కాకుండా జిల్లా ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని అదేస్థలం లో తిరిగి వారికి శాశ్వత గృహనిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేవలం వెలుగుమట్ల భూదాన భూముల విషయమే కాకుండా ఖమ్మం ఉమ్మడి జిల్లాలో గల మొత్తం భూదాన భూముల వివరాలను శ్వేత పత్రంలో ప్రకటించి , నిజాలను వెల్లడించాలని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రముఖ సర్జన్ డాక్టర్ శీలం పాపారావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటివరకు వెలుగులో వచ్చిన అనేక అంశాలను పరిశీలిస్తే ఎక్కడ కూడా మొత్తం నిజాలు బయటకు రాలేదని తెలిపారు. వెలుగుమట్ల భూదాన భూములు 62.6 ఎకరాల విస్తీర్ణం లో ఉన్నాయని , మంత్రులు అధికారులు కేవలం 31 ఎకరాలకు సంబంధించిన విషయాలు మాట్లాడుతున్నారని మిగతా ఎకరాల విషయం ప్రస్తావించడం లేదని దీని వెనుక కారణాలు ఏమిటని ప్రశ్నించారు. ఈ భూదాన భూములు పేదలకు మాత్రమే ధారాధాత్తం చేయాలని , ప్రభుత్వం తన అవసరాలకు ఏమాత్రం వాడుకోకూడదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని గొంతు చించుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వయంగా భూదాన భూములనుండి పేదలను బలవంతంగా ఖాళీ చేయడం అమానుషం , అవమానియం అని డాక్టర్ శీలం పాపారావు మండిపడ్డారు. అదేవిధంగా అనేక పార్టీలు , పేదల పార్టీలు అనబడే కమ్యూనిస్టు పార్టీలు కూడా ప్రస్తుతం ఆరోపణలు విమర్శలకు కేంద్రంగా మారడం అంటే .... వారు కూడా ఈ కుట్రలో భాగస్వాములనీ భావించాల్సి వస్తుందని చెప్పారు. నిజంగా బీఆర్ఎస్ పార్టీకి ,ఆ పార్టీ పెద్దలకు పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఈ సమస్యను వారి ప్రభుత్వం ఉన్నప్పుడే పరిష్కరించేవారు అని గుర్తు చేశారు. గతంలో దీ=వా పార్టీ అధికారం లో ఉన్నప్పుడు గోళ్లపాడు ఛానల్,మమతా రోడ్ చీర్రా స్థలాలలో లో ఉన్న ఎన్నో వందల పేదల ఇండ్లు కూల్చి ఆ స్థలాలను బడా బాబులకు కట్టబెట్టి ఇప్పుడు ఈ విషయంపై మాట్లాడటం,అక్కడ ఇల్లు కట్టి నిర్మించి ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో 58 , 59 జీవోలను అనుసరించి పెద్దలకు వారు ఆక్రమించుకున్న భూములకు క్రమబద్ధీకరించిన టిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం ఈ పేదలు ఎందుకు గుర్తు రాలేదని ప్రశ్నించారు. గత బి ఆర్ స్ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న వాడు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రులుగా చలామణి అవుతున్న ఇద్దరికీ , డిప్యూటీ సీఎం గా ఉన్నవారికి వెలుగుమట్ల భూదాన భూముల గురించి తెలియదా ? పేదలు అక్కడ నివాసముంటున్న విషయము సైతం తెలియదు అంటే ఎవరు నమ్మలేరని అన్నారు. దీనిపై ప్రజా ఆందోళన పెరగక ముందే ఎక్కడైతే తొలగించబడ్డారో పేదలు అక్కడే వారికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని , ఆ ఈ రాష్ట్రప్రభుత్వానికి పేదలపై చిత్తశుద్ధి ఉంటే మిగతా 30 ఎకరాల లో ఉన్న బడా బాబుల ఆక్రమణలు తొలగించి వాటిని పేద ప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యులను చేయండి.

● జిల్లా కలెక్టర్ కే హైమావతి.




**సిద్ది పేట మార్చి5( సమయం న్యూస్).:** గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ నిర్వహణ గూర్చి ఏంపిడిఓలు, పంచాయతీ రాజ్ ఏఈలు, ఏ పి ఎం లకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించాలని మరియు జిల్లాలో వివిధ శాఖలకు నిర్దేశించిన పనులను వారికి కేటాయించిన వారాలలో మరియు 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను ప్రకారం కార్యక్రమంను పగడ్బందీగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వ అందజేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల విద్యా, వైద్యం, వనమహోత్సవం, తాగునీటి సరఫరా, సన్నబియ్యం, రైతు భరోసా, మహాలక్ష్మి, గృహ లక్ష్మీ, 500 గ్యాస్ సబ్సిడీ, సన్న వడ్లకు 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, హాస్టల్ లలో డైట్ ఛార్జీలు పెంపుదల, పారిశుధ్యం ఇతరత్ర కార్యక్రమాల గూర్చి ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ లో పలు పథకాల ద్వారా లబ్ది పొందిన వివరాలను ఫ్లెక్సీలు వెయ్యాలని తెలిపారు.

ఇందిరమ్మ గృహ ప్రవేశాలు రూఫ్ స్థాయిలో ఉన్నవి పూర్తి చేయించాలని ఆయా స్థాయిలో ఉన్న నిర్మాణాలను యుద్ధ ప్రతిపాదకన పూర్తి చేయించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ సంవత్సరంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులను ఎంపికలో పూరీ గుడిసెల్లో ఇబ్బందికరమైన పరిస్థితిలో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులుగా వారిని ఎంపిక చేయాలని తెలిపారు. ఈ నెల మొత్తం ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ పనులు పూర్తి చేసుకుంటూ ఈ కార్యక్రమాలు చెయ్యాల్సి ఉంటుంది. ఉపాధి హామీలో కూలీల శాతం పెంచేందుకు కృషి చెయ్యాలని ఏంపిడిఓ లను ఆదేశించారు. మాస్టర్ జెనరేట్ లో సమస్యలు ఎదురైన ఎల్లప్పుడు వారికి టచ్ లో ఉంటూ రోజు వారిగా మానిటర్ చెయ్యాలని డిఆర్డిఓ జయదేవ్ ఆర్యను ఆదేశించారు.

## ఆయిల్ ఫామ్ సాగు కు రైతులు ముందుకు రావాలి.

● జిల్లా కలెక్టర్



**దుబ్బాక మార్చి5( సమయం న్యూస్)** జిల్లాలోని ఆయిల్ ఫామ్ సాగు అత్యంత లాభదాయకమని, సాగు చేయడానికి పెద్దఎత్తున రైతులు ముందుకు రావాలని, వ్యవసాయ క్షేత్రాలలో వేసిన పంటలే వెయ్యకుండా పంట మార్పిడి చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం దుబ్బాక మండలంలోని దుంపలపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా రైతు చింత రాజు వ్యవసాయ క్షేత్రంలో 12 ఎకరాల విస్తీర్ణంలో జిల్లా కలెక్టర్ ఆయిల్ ఫామ్ మొక్కను నాటారు. జిల్లాలో ఇప్పటివరకు 14200 ఎకరాలు ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో రైతులందరూ వరి సాగు మీదనే ఎక్కువ దృష్టి పెడతారని దీనివల్ల నాలుగు నెలల్లో వచ్చే ఆదాయం అనుకున్న దాని కంటే చాలా తక్కువ, రైతులకు ఉండే వ్యవసాయ క్షేత్రంలో కొంత వరి వేసుకొని మిగతా భాగంలో పంట మార్పిడితో కూరగాయలు పండించడం, వివిధ రకాల తోటల పెంపకం, పండ్ల తోటలు, ఆయిల్ ఫాం సాగు చెయ్యాలని తెలిపారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ఎక్కువగా ప్రచారం చేస్తుందని రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు ఆయిల్ ఫామ్ మొక్కలను, డ్రిప్పు, మెయింటెనెన్స్ కాస్ట్, ఫామ్పొండ్స్ ఇలా రకరకాలుగా 50వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందనీ రైతులు క్రమంగా మూడు సంవత్సరాలు ఆయిల్ ఫామ్ సాగును చేస్తే నాలుగో సంవత్సరం నుండి ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ మూడు సంవత్సరాల్లో కూడా మొక్క వేళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంతర పంటలు వేసుకునే ఆస్కారం కూడా ఉంది. మూడు సంవత్సరాల తర్వాత కూడా అరటి, కోకో వంటి అంతర పంటలు ద్వారా కూడా అదనపు ఆదాయం పొందవచ్చు. ఆయిల్ ఫామ్ వల్ల నెలకు ప్రభుత్వ ఉద్యోగస్తులతో సమానమైన వేతనం రైతులు పొందవచ్చని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు వారి పంట సాగు మరియు లాభాల విషయాలను పలువురు రైతులను తెలిపి ప్రోత్సహించాలని, జిల్లా రైతులు పంట మార్పిడి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సువర్ణ, తహసీల్దార్ సంజీవ్, ఇతర అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్, మార్చి 05( సమయం న్యూస్)** బోధన్ పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. బోధన్ లోని విజేత జూనియర్ కళాశాల, ఉషోదయ, విద్యా వికాస్ జూనియర్ కాలేజీలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో అందుబాటులో ఉన్న తాగునీరు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలను పరిశీలించారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్షలు జరుగుతున్నాయా లేదా అని గమనించారు. పలు కేంద్రాలలో లోపాలను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బోధన్ పట్టణంలోని అన్ని పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి తనకు వివరాలు తెలియజేయాలని డీ.ఐ.ఈ.ఓ రవికుమార్ ను ఆదేశించా రు. గురువారం ఫస్టియర్ గణితం-1బి, జువాలజీ, హిస్టరీ సబ్జెక్టులకు సంబంధించిన పరీక్ష జరుగగా, ఆయా కేంద్రాలలో పరీక్షలకు గైర్హాజర్ అయిన విద్యార్థుల సంఖ్య గురించి కలెక్టర్ ఆరా తీశారు. విజేత జూనియర్ కళాశాలలో మొత్తం 441 మందికి గాను 12మంది గైర్హాజర్ అయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ స్వర్ణలత తెలిపారు. ఉషోదయ కాలేజీలోని సెంటర్ లో 358 మందికి గాను 21 మంది హాజరు కాలేదని చీఫ్ సూపరింటెండెంట్ అనిల్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అలాగే, విద్యా వికాస్ జూనియర్ కాలేజీ లోని సెంటర్ లో 406 మంది విద్యార్థులకు 398మంది హాజరయ్యారని, 8 మంది గైర్హాజర్ అయినట్లు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రవీందర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు కూడా సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తేకుండా, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బాలికలను మహిళా సిబ్బంది తనిఖీ చేసే ప్రక్రియకు సహకారం అందించాలని ఏ ఎన్.ఎం లకు సూచించారు. విద్యార్థులకు ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతా వరణంలో పక్కాగా పరీక్షలు జరిగేలా అధికారులను ఆదేశించారు.

# అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.

- అంగన్వాడి సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, పిల్లల ఆరోగ్యం మరియు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు
- పిల్లలతో ముచ్చటించి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్



**దూద్యల మండలం, మార్చి,05(సమయం న్యూస్) :** గురువారము కొడంగల్ నియోజక వర్గంలోని దుద్యాల మండలం ఒకటి మరియు రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పిల్లలు ఎంత మంది ఉన్నారు, శ్యామ్ మ్యామ్ పిల్లలు ఎంత మంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు, శ్యామ్ మ్యామ్ పిల్లల ఆరోగ్య పరిస్థితి పై ద్రుష్టి సా రించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, హాజరు నమోదు పుస్తకాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. కలెక్టర్ పిల్లలతో ముచ్చటించి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయం అయినందున పిల్లల తో పాటు కలెక్టర్ భోజనం చేశారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సప్లిమెంటరీ పోషకాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు .అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, పిల్లల ఆరోగ్యం మరియు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ అధికారిణి కృష్ణ వేణి, సూపర్వసర్ జయశ్రీ, నిర్మల,అంగన్వాడి టిచర్ లు , సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలన.

● జిల్లా కలెక్టర్

**రామిరెడ్డి( కామారెడ్డి) మార్చి5( సమయం న్యూస్) :** రామిరెడ్డి మండలం గొల్లపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.రామిరెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు మెరుగు లక్ష్మీ, రాజయ్యలు నిర్మించుకుంటున్న ఇంటి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి, నిర్మాణం పనులు నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేయాలని, ఉగాది లోగా ప్రారంభోత్సవం నకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం గొల్లపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

**విద్యార్థులకు రాగి జావా అందిస్తున్నారా అని ఆరా తీశారు.**

విద్యార్థులకు పోషకాహారం అందేలా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల పై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం , విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందించి అవసరమైన సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో లెక్కలు చేయించి, ఇంగ్లీష్ పాఠాలను చదివించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని మంచి ప్రతిభ కనబర్చినందుకు కలెక్టర్ వారిని అభినందించారు. విద్యార్థులు పాఠాలను బాగా అభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులలో అభ్యాస నైపుణ్యాలను మరింతగా పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, తహసిల్దార్, గృహ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





# పదవ తరగతి విద్యార్థులు లక్ష్యం మేరకు బాగా చదివి 100% ఉత్తీర్ణత సాధించాలి

● జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.

● అనంతరం దూద్యల మండలంలో నిర్మాణం జరుగుతున్న ఇందిర ఇండ్లను పరిశీలించారు..

● తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలి-కలెక్టర్

**దూద్యల మండలం, మార్చి,05(సమయం న్యూస్) :** గురువారం కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి క్లాస్ రూమ్ లోకి వెళ్లి ఉపాధ్యాయులు గా మారి విద్యార్థులకు విద్యా ను బోధించారు. ప్రశ్నలు వేసి విద్యార్థుల తో జవాబులు చెప్పించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. అంతకుముందు అదే గ్రౌండ్ లో నిర్మాణం జరుగుతున్న అదనపు గదులను పరిశీలించారు. నిర్మాణ పనులు పూర్తి చేసి అదనపు గదులను వాడుకలోకి తీసుకు రావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం దుద్యాల్ మండలం లో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లను పరిలించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లు ఏఏదశలో ఉన్నాయని,ఇప్పటివరకు అన్ని బిల్లులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో పి డి హోసింగ్ ముక్రమ్ బాష, తహసీల్దార్ కిషన్, సర్పంచ్ సంగీత లక్ష్మి, ప్రధాన ఉపాధ్యాయులు మల్లప్ప,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: మంద కృష్ణ మాదిగ

**హైదరాబాద్ మార్చి5( సమయం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు అన్యాయం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. రాజ్యసభకు ఒక్క మాదిగ నాయకుడిని కూడా ఎంపిక చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన విమర్శించారు. లోక్‌సభలో మాదిగలకు ప్రాతినిధ్యం లేకపోగా, ప్రస్తుతం రాజ్యసభకు కూడా మాదిగలను ఎంపిక చేయకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. తన రాజకీయ జీవితంలో మాదిగలు ఎప్పుడూ అండగా ఉన్నారని చెప్పే రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలను రాజకీయంగా అణిచివేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాదిగలకు లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ ప్రస్తుతం రేవంత్ ప్రభుత్వంలో వివక్షకు గురవుతున్నారని తెలిపారు. తన స్నేహితుడు వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభకు ఎంపిక చేస్తున్నట్లు వస్తున్న వార్తలు తమకు తీవ్ర నిరాశ కలిగించాయని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. గతంలో ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లకు వర్గీకరణ అమలు చేస్తామని చెప్పినా ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు కేవలం 9 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించి అన్యాయం చేశారని, మాలల ఒత్తిడికి తలొగ్గి ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. ఇటీవల కోదాడలో జరిగిన లాకప్ డెత్ ఘటనలో మాదిగ యువకుడు కర్ల రాజేష్ పోలీసుల చిత్రహింసలకు గురై మరణించాడని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై ఇప్పటివరకు ముఖ్యమంత్రి స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఎస్సై సురేష్ రెడ్డిని కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మరియమ్మ లాకప్ డెత్ ఘటన జరిగినప్పుడు వెంటనే పోలీసులను విధుల్లో నుండి తొలగించి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.

# రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**హైదరాబాద్ మార్చి5( సమయం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేయనున్న అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి లకు మద్దతు తెలిపారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు...హైదరాబాద్ లోని అసెంబ్లీ ఆవరణలో అభిషేక్ మను సింగ్వి, వేం నరేందర్ రెడ్డి గార్లను కలిసి వారికి మద్దతుగా నామినేషన్ కార్యక్రమం లో పాల్గొన్నారు..

# సీత రాములు కళ్యాణ తలాబ్రాలు భక్తులకు ఇటు వద్ద అందిస్తాం

● తెలంగాణ ఆర్ టి సి.

**సంగారెడ్డి మార్చి5( సమయం న్యూస్). :** భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం తేదీ 27.03.2026 న ఈ వేడుక జరుగుతున్న నేపథ్యంలో దేవాదాయ శాఖ సహకారంతో భక్తుల ఇంటి వద్దకు తలంబ్రాలు చేరవేసే కార్యక్రమనికి టిజిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ శ్రీకారం చుట్టింది. తలంబ్రాల పాకెట్స్ పొందలనుకొనే భక్తులు www.tgsrtclogistics.co.in ద్వారా లేదా లాజిస్టిక్స్ కౌంటర్ లో మరియు ఆర్టీసీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ద్వారా ఒక ప్యాకెట్ ధర రూ.151/- చెల్లించి బుక్ చేసుకోవచ్చు అని సంగారెడ్డి డిపో మేనేజర్ శ్రీ పి ఉపేందర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఈ క్రింది మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ నెంబర్లను సంప్రదించగలరు. సంగారెడ్డి డిపో -:9154298652,
జోగిపేట్ -:8501091966,9063461216
సదాశివపేట -:7013287369
ఆర్ఎం ఆఫీస్ --:9154298674 డిపో మేనేజర్

# గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించాలి

● 99 రోజుల ప్రణాళికలో భాగంగా మామడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్.





**మామడ మార్చి5( సమయం న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిరోజు మెరుగైన పారిశుధ్యం కొనసాగించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కింద చేపట్టిన 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా, గురువారం ఉదయం మామడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో ఆసుపత్రులు, కార్యాలయాలు, వీధులు, అన్ని ప్రాంతాలలో పరిశుభ్రతను కొనసాగించాలని చెప్పారు. పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించాలని వివరించారు. ఆసుపత్రి ప్రాంగణం మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉంటే, చికిత్సల కొరకు వచ్చే ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి.

- మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక
- అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్
- ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ
- ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం
- మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం
- మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమం
- జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.



**మెదక్ మార్చి5( సమయం న్యూస్) :** మార్చి 6వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన... ప్రగతి ప్రణాళికలు కార్యాచరణ అమలుపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, హోం, రవాణా, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ, హౌసింగ్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అయిదు దశల్లో అమలు చేయనున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు. ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. , మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి--పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం -- ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్--సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత , రక్షణ -- డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు.

మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం( అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు--విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు. మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడి--పొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు .మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం, అందించాలి,

- గిరిజన ఆశ్రమ పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన::జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.



**బయ్యారం మార్చి 5( సమయం న్యూస్) :** ప్రభుత్వ విద్యాలయాలద్వారా ఆరోగ్యం, ఉత్తమ విద్య బోధనలు పిల్లలకు అందించాలిని కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఇస్లాపురం గిరిజన ఆశ్రమ పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గిరిజన ఆశ్రమ పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల,అంగన్వాడి కేంద్రంలలో స్టాక్, రిజిస్టర్, పిల్లలు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, స్టోర్ గది, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టడీ రూమ్, పరిసరాలను పరిశీలించారు. పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో జిల్లాలోని (19) గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు ఆరు (6), పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ (9), గిరిజన ప్రైమరీ స్కూల్స్ జిపిఎస్, (104), లలో (881) పదవ తరగతి విద్యార్థులు, మొత్తం (7044), విద్యార్థినీ, విద్యార్థులు ఉండగా ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా,మానసికంగా దృఢంగా ఉండే విధంగా తరగతులు నిర్వహిస్తూ నిత్యం గమనించడం జరుగుతుందని, షెడ్యూలు ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉపాధ్యాయుల ద్వారా అత్యుత్తమ విద్య బోధనలు అందించడం జరుగుతుందని ,(ప్రతి నాలుగు) హాస్టళ్లకు కలిపి ఒక ప్రత్యేక అధికారి అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, పిఎమ్ఆర్సిలు, ఏసీఎంఓలు, జిసిడిఓ, స్పోర్ట్స్ అధికారి ఎస్సీఆర్పిలను నియమించి 100% ఫలితాలు వచ్చే విధంగా ప్రత్యేక తరగతులు, ఉదయం, సాయంత్రం ఏర్పాటు చేస్తూ పిల్లలకు ఎలాంటి మానసిక ఒత్తిడి లు లేకుండా హ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించడం జరుగుతుందని,ప్రతి రోజు అదనపు కలెక్టర్లు,జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు, స్థానిక సంబంధిత మండల స్థాయి అధికారులు అందరూ పరిశీలన, తనిఖీల ద్వారా అత్యుత్తమ ఫలితాలను సాధించడం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు,రానున్న పరీక్షల నేపథ్యంలో షెడ్యూలు ప్రకారం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు ఏలాంటి మానసిక ఒత్తిడి లేకుండా వారికి అర్థమయ్యే విధంగా నూతన డిజిటల్ తరగతులు ప్రాక్టికల్స్ ద్వారా విద్యను అందించాలని, పక్కాగా డైట్ మెనూ ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం స్నాక్స్ అందించాలని, తద్వారా పిల్లలు మంచి వాతావరణంలో విద్యను కొనసాగించి ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఉపయోగపడతాయన్నారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కచ్చితంగా సమయపాలన పాటించి సిలబస్ పూర్తి చేయాలన్నారు. ప్రతి విద్యార్థిని, గమనిస్తూ ఉండాలని, విద్యలో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రోత్సహించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం నాయక్, స్థానిక తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పేట లో ఘనంగా జిల్లా స్థాయి యువస్థాయి విద్య పోస్టర్ మేళా పోటీలు HIV/AIDS అవగాహన,

- జీవన నైపుణ్యాలపై విద్యార్థుల్లో చైతన్యం
- ఎం.గోవిందరాజు జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణపేట








**నారాయణపేట, మార్చి,05(సమయం న్యూస్) :** జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. గోవిందరాజు తెలియజేసినదేమనగా, ఎస్‌సీఈఆర్టీ తెలంగాణ రాష్ట్ర జనాభా విద్య విభాగం ఆధ్వర్యంలో మరియు ఎన్. ఏ సి ఓ (NACO) వారి సౌజన్యంతో యువస్థాయి విద్య (Adolescence Education) -- HIV/AIDS అవగాహన మరియు జీవన నైపుణ్యాలు అంశంపై జిల్లా స్థాయి పోస్టర్ మేళా పోటీలు నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గ్రౌండ్ స్కూల్)లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో జిల్లాలోని 84 పాఠశాలల నుండి (ప్రైవేట్ -- 10, కేజీబీవీ -- 10, ప్రభుత్వ/జిల్లా పరిషత్ -- 64) విద్యార్థులు పాల్గొని HIV/AIDS అవగాహన, నివారణ చర్యలు, యువత ఆరోగ్య పరిరక్షణ మరియు జీవన నైపుణ్యాలపై సృజనాత్మక పోస్టర్లను రూపొందించారు. పోటీల అనంతరం HIV/AIDS పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీకాంత్ గారు (ప్రోగ్రామ్ ఆఫీసర్, చీజణ) మరియు శ్రీధర్ గారు (జూవీ, చీూజూ) పాల్గొని HIV సంక్రమణ విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపోహలను తొలగించడం మరియు విద్యార్థులుగా సమాజంలో అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత వంటి అంశాలపై కూలంకషంగా వివరించారు. పోటీలలో విద్యార్థుల విభాగంలో ప్రథమ బహుమతి అర్జున్ (8 వ తరగతి, బహర్‌పేట్, కోస్గి) గెలుచుకోగా, రెండవ బహుమతి అఖిల (8వ తరగతి, కేజీబీవీ మద్దూర్) గెలుచుకున్నారు. అదే విధంగా ఉపాధ్యాయుల విభాగంలో ప్రథమ బహుమతి శ్రీను సర్జఖాన్‌పేట) గెలుచుకోగా, రెండవ బహుమతి రామచంద్ర రెడ్డి గర్ల్స్, ఊట్కూరు) గెలుపొందారు. కార్యక్రమ నిర్వాహకులు విద్యాసాగర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో ఏర్పాటైన చెలిమి క్లబ్స్ ద్వారా విద్యార్థుల్లో కౌమార విద్య, జీవన నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలను పాఠశాల స్థాయిలో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్, జిసిడిఓ సంగీత, అలాగే జిల్లా రిసోర్స్ పర్సన్స్ వెంకటేష్ గణప, సంతోష్, అక్కల్ లక్ష్మణ్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం. గోవిందరాజు మాట్లాడుతూ యువతలో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులు, మార్గదర్శకత్వం అందించిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు మరియు సహకరించిన ప్రధానోపాధ్యాయులను ఆయన అభినందించారు.

# రాజ్యసభకు వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు.

నరేందర్ రెడ్డి పేరు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించడం ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామంగా భావించబడుతోంది. పార్టీ వ్యూహాత్మక కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో సామాజిక సమీకరణలు, ప్రాంతీయ సమతుల్యత, భవిష్యత్ రాజకీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**రాష్ట్ర నాయకత్వం పాత్ర...**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతోనే ఈ ఎంపిక జరిగిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో నమ్మకస్తుడైన నాయకుడిగా వేం నరేందర్ రెడ్డికి గుర్తింపు ఉండటం ఈ ఎంపికకు బలం ఇచ్చింది.

**రాజ్యసభ ప్రాముఖ్యత...** సభ్యత్వం పార్టీకి జాతీయ స్థాయిలో బలం చేకూర్చే అవకాశం ఇస్తుంది. రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా పనిచేసిన నాయకుడిని ఢిల్లీలో ప్రాతినిధ్యం కల్పించడం వ్యూహాత్మకంగా చూస్తున్నారు.

**ప్రజలతో దగ్గర సంబంధం...**వేం నరేందర్ రెడ్డి గారు గ్రామీణ ప్రాంతాల్లో బలమైన పట్టు కలిగిన నాయకుడిగా పేరుపొందారు. ప్రజల సమస్యలను నేరుగా వినడం, తక్షణ స్పందన ఇవ్వడం ఆయన నాయకత్వ శైలిలో ప్రధాన లక్షణం.

అభివృద్ధి లక్ష్యంతో రాజకీయాలు ఆయన అభివృద్ధి ప్రధాన అజెండాగా తీసుకుని రోడ్లు, తాగునీరు, విద్య, ఆరోగ్య రంగాల్లో మెరుగుదలకు కృషి చేశారు. స్థానిక అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా ప్రణాళికలు అమలు చేయడంలో చురుకుగా వ్యవహరించారు.

కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధత, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయడం, పార్టీ బలోపేతానికి కృషి చేయడం ఆయన రాజకీయ స్థిరత్వాన్ని చూపిస్తుంది.

**యువతకు ప్రోత్సాహం..**యువత రాజకీయాల్లోకి రావాలని ప్రోత్సహించడం, స్థానిక స్థాయిలో నాయకత్వాన్ని అభివృద్ధి చేయడం ఆయన ప్రత్యేకతగా చెప్పవచ్చు. సమన్వయ నాయకత్వం

వివిధ వర్గాలను కలుపుకొని ముందుకు సాగడం, వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించే విధానం ఆయన రాజకీయ పరిపక్వతను ప్రతిబింబిస్తుంది. మొత్తం మీద, వేం నరేందర్ రెడ్డి గారి రాజకీయ ప్రస్థానం ప్రజా సమస్యల పట్ల కట్టుబాటు, అభివృద్ధి దృష్టి, మరియు స్థిరమైన నాయకత్వంతో గుర్తింపు పొందింది

**వ్యక్తిగత నేపథ్యం...**జననం: మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, అర్పణపల్లి గ్రామం

సామాజిక వర్గం: రెడ్డి /రైతు కుటుంబ నేపథ్యం (ప్రజా వనరుల ఆధారంగా)

రాజకీయ ప్రవేశం: గ్రామ స్థాయి ప్రజా సమస్యలతో ప్రారంభం

రాజకీయ ప్రయాణం

స్థానిక స్థాయి రాజకీయాలు

జెడ్పిటిసి (్గుజ)గా పోటీ చేసి ఓటమి

స్థానిక స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి

ఎమ్మెల్యేగా విజయం

మహబూబాబాద్ నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా



ఎన్నికైన సమయంలో తెలంగాణలో ప్రాంతీయ భావజాలం బలంగా ఉండటం ఆయన రాజకీయ ఎదుగుదలకు తోడ్పడిందిఆ కాలంలో తెలంగాణ రాష్ట్ర సమితి రాజకీయ ప్రభావం పెరుగడం తో నష్టం జరిగింది. నియోజకవర్గ పునర్విభజన ప్రభావంమహబూబాబాద్ నియోజకవర్గం ఎస్టీ రిజర్వ్‌గా మారటంతో అందువల్ల ఆయన వరంగల్ ఈస్ట్ నుంచి పోటీ చేసి ఓటమి చెందారుపునర్విభజన అనేక నేతల రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపింది ఇది నరేందర్ రెడ్డి రాజకీయ ప్రస్తావన పై కూడా పడినది.

**ఎమ్మెల్సీ పోటీ**ఎమ్మెల్సీ ఎన్నికల్లో (సభ్యుల కోటా) పోటీ

సంఖ్యా బలం లేమి కారణంగా ఓటమి

“ఓటుకు నోటు” కేసు సందర్భం2015లో తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో వెలుగులోకి వచ్చిన “ఓటుకు నోటు” కేసు రాజకీయంగా పెద్ద దుమారం రేపింది. వేమ్ నరేందర్ రెడ్డి గారు ఆ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులలో ఒకరు మాత్రమే. కేసు నమోదు లంచం ఆరోపణల నేపథ్యంలో జరిగింది.

**రాజకీయ శైలి, ప్రభావం...**గ్రామీణ స్థాయిలో బలమైన వ్యక్తిగత పరిచయాలుస్థానిక సమస్యలపై స్పందనఎన్నికల్లో గెలుపోటములను అనుభవించిన నాయకుడుపార్టీ మార్పులు, కూటములు వంటి రాజకీయ వ్యూహాల్లో భాగస్వామ్యం.

**రాజ్యసభ ఎన్నికల నేపథ్యం:**తెలంగాణ ఇద్దరు సీట్లు ఖాళీ కావడానికి ఎన్నికలు జరగనున్నాయి (మార్చి 16, 2026)పాత సభ్యుల నియామకం ముగియడం వల్ల కొత్త కొత్తవారికి అవకాశం రావడం పొరపాటి.

కాగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికే సీనియర్ నేత అభిషేక్ మానుస్ సింఘ్వి గారి పేరు ముందుగానే ఖరారు చేయగా, రెండో సీటు కోసం అంతర్గత పోటీ తీవ్రంగా సాగింది 16 మంది వరకు భాష వాపులు ఉండగా ప్రధానంగా మధుయాష్కి హనుమంతరావు లాంటి నేతల పేర్లు వెలుగులోకి వచ్చినవి అయినప్పటికీ మంచి సమన్వయంతో పార్టీలో పనిచేస్తూ ముఖ్యమంత్రి గారి సలహాదారులుగా ఉన్న ముఖ్యమంత్రి మిత్రుడు వేం నరేందర్ రెడ్డి గారికి ఫలాలు చేయడం జరిగింది,

**వేంనరేందర్ రెడ్డి ఎవరు?...**వేంనరేందర్ రెడ్డి ఒక రాజకీయ నాయకుడు, మొదట తెలుగు దేశం పార్టీ (ఁఖూ) నుంచి రాజకీయ పయనం ప్రారంభించారు. తరువాత 2017లో కాంగ్రెస్‌లో చేరారు, అలాగే రేవంత్ రెడ్డి గారి మంచి మిత్రుడు గా మారినారు.

ప్రస్తుతానికి ఆయన లిలితెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారుగా ఉన్నారు, ఇది క్యాబినెట్ హోదాలో పనిచేస్తున్నారు. రాష్ట్ర రాజకీయంగా ఆయన సీఎంకి రాజకీయ సలహాలను అందిస్తూ పార్టీ వ్యూహాలు, సంస్థాగత అంశాల్లో చేరినారు.

**ముఖ్య విశ్లేషణ --- సీటు నిర్ణయంలో ప్రయోజనాలు/సవాళ్లు:** 1. పార్టీ వ్యూహాత్మక నిర్ణయంలో గుర్తింపుకాంగ్రెస్ పార్టీ అగ్రస్థాయిలో దీర్ఘకాల సేవ, పార్టీ కోసం చేసిన కృషి, నాయకత్వాన్ని బట్టి ఎంపికలు చేయాలన్న వాదనలు ఉన్నాయి --- ప్రత్యేకంగా సీనియర్లు, దేశవ్యాప్తంగా గుర్తింపు ఉన్న నేతలు ముందుకు రావాలని విభాగాలు చెబుతున్నాయి. సమాజిక/కుల సమీకరణం రాజ్యసభ సీటు టికెట్ ఇవ్వేటప్పుడు పార్టీ సాధారణంగా సామాజిక సమీకరణ తో ఎంపిక చేసినట్టు స్పష్టమవుతుంది. ఇది స్ఫూర్తిగా ఎంపికలలో పాత్ర పోషిస్తుంది. ముఖ్యమంత్రి తన సన్నిహితుడైన నేతకు అవకాశం ఇవ్వాలన్నదీ, పార్టీతో పాత అనుబంధం, నమ్మకం ఉన్నందున అతని అభ్యర్థిత్వంపై విభిన్న అభిప్రాయాలున్నాయి. కానీ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీస్తుందని స్పష్టం అవుతుంది --- అంతిమ నిర్ణయం కేంద్ర నాయకత్వమే చేస్తుంది.

**రాజకీయ-ప్రభుత్వ పర్యావరణం..**రాజ్యసభ సీటు కేవలం వ్యక్తిగత అనుబంధానికి కట్టుబడి ఉండదు; అది పార్టీ వ్యూహం, సామాజిక-రాష్ట్రీయ రాజకీయ అవసరాలపై ఆధారపడుతుంది. పార్టీలో పెద్ద సంఖ్యలో అభ్యర్థులు ఉన్నందున, ప్రత్యేక వ్యక్తుల మద్దతు మాత్రమే తీర్మానాన్ని నిర్ధారించదు. వేంనరేందర్ రెడ్డి వంటి నేతకు రాజ్యసభ సీటు సూచించడంలో వ్యక్తిగత అనుబంధం, రాజకీయ అనుభవం ప్రాధాన్యత కలిగి ఉన్నప్పటికీ, పార్టీ అధిష్ఠానం, సామాజిక సమీకరణాలు, పార్టీ వ్యూహాధిష్ఠానం ప్రధాన నిర్ణేతలుగా ఉంటాయి. కాబట్టి ఆయనకు సీటు రావడం అనేది ఒక అవకాశంగా భావించవచ్చు --- కానీ ఆయన ఖచ్చితంగా ఎంపికకడలో నమ్మిన ఎన్నికుదారుడని స్పష్టం చేయడం లేదు.

**కాంగ్రెస్ శ్రేణులు ఉత్తేజం.**

వేం నరేందర్ రెడ్డి పేరు కరారైన నేపథ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ వర్గాలలో ఉత్సాహం, ఆనందం వ్యక్తమవుతున్నట్లు సమాచారం. వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు కావడం స్థానికంగా పార్టీ శ్రేణులకు పెద్ద ఊరటగా భావిస్తున్నారు. దీర్ఘకాలంగా పార్టీకి సేవలందించిన నాయకుడిగా ఆయనకు ఉన్న గుర్తింపు, ముఖ్యంగా మహబూబాబాద్ ప్రాంతంలో ఆయనకు ఉన్న వ్యక్తిగత నాయకులకు పట్టును దృష్టిలో ఉంచుకుంటే ఈ నిర్ణయం వ్యూహాత్మకంగా కూడా కీలకమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక మహబూబాబాద్ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ సమావేశాలు, సంబరాలు నిర్వహిస్తున్నారని సమాచారం. స్థానిక నాయకత్వం కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఇది జిల్లాకు మరింత ప్రాధాన్యత తీసుకురావొచ్చని అభిప్రాయపడుతోంది.

**రాజకీయ వరంగా చూస్తే:**జిల్లా స్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి ఇది సహకరించే అవకాశం ఉంది.

భవిష్యత్తు స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా దీని ప్రభావం ఉండవచ్చు.

వర్గీయ రాజకీయాలకు కొంత వరకు ముగింపు పలికే ప్రయత్నంగా ఈ నిర్ణయాన్ని కొందరు చూస్తున్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, మార్చి5 : ( సమయం న్యూస్ ) :** విద్యార్థులు ఏలాంటి భయం, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం (బాలికల) ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులు, పరిసరాలను తిరుగుతూ, మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, కోడిగుడ్డులు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డు లెక్కలను క్షుణంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారం అన్నం, కూరలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి, మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు అడిగి తెలుసుకుని, కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పదవ తరగతి గది సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఏలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని హితబోధ చేస్తూ, అవగాహన కల్పించారు. చదువు పై దృష్టి పెట్టి పరీక్షలకు హాజరు కావాలని, పరీక్షలకు మరో 9 రోజులు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. ఒత్తిడి ని అధికమిచ్చేందుకు కొంత సమయం శ్వాస సంబంధిత వ్యాయామాలు, యోగా లాంటివి విద్యార్థులు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 7 నుంచి 8 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని తెలిపారు. బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని, ఆరోగ్యంగా ఉంటే చదువు మీద దృష్టి పెడుతామని కలెక్టర్ సూచించారు. మనం చదువు పై నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఏకాగ్రతతో సిద్దమైతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీవో జ్యోతి, ప్రిన్సిపాల్ కె. శ్రీ లత, వైస్ ప్రిన్సిపాల్ డి. సంధ్యారాణి, ఉపాధ్యాయులు సిహెచ్. ఏల్లిశ్వరి, జి. సంధ్యారాణి, కె. విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యమే జయించింది: అక్రమ కేసుల నుండి విముక్తి పొంది..

- మొక్కు తీర్చుకునేందుకు తిరుమలకు నడక యాత్ర చేపట్టిన కవితమ్మ
- ర్షచిస్ అవెన్యూ కోర్టులో కుట్రపూరిత కేసుల కొట్టివేత - న్యాయం గెలిచిన వేళ శ్రీవారి చెంతకు కవితమ్మ
- నూతన రాజకీయ ప్రస్థానానికి సిద్ధమవుతున్న వేళ అలిపిరిలో ఘన స్వాగతం
- తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో కాలినడకన తిరుమల పయనం



తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ గారిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు కుట్రపూరితంగా మోపిన అక్రమ కేసులను ఢిల్లీలోని ర్షచిస్ అవెన్యూ న్యాయస్థానం కొట్టివేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. ఎటువంటి ఆధారాలు లేని, నిరాధారమైన ఆరోపణలతో పెట్టిన కేసులను న్యాయస్థానం క్లీన్ చిట్ ఇస్తూ తీర్పునివ్వడం సత్యానికి లభించిన విజయమని కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ చారిత్రాత్మక విజయానంతరం, తన మొక్కును తీర్చుకునేందుకు కవితమ్మ నేడు తిరుపతి అలిపిరి నుంచి తిరుమల గిరులకు కాలినడక యాత్రను ప్రారంభించారు అని వారు అన్నారు

**అలిపిరి వద్ద నేతల ఘన స్వాగతం**

న్యాయపోరాటంలో విజయం సాధించి, నూతన రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో అలిపిరి మెట్ల మార్గం వద్ద కవితకు తెలంగాణ జాగృతి నేతలు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సంపత్ గౌడ్, మేడ్చల్, మల్కాజ్‌గిరి అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు డి.వీరన్న స్వాగతం పలికారు.

**నూతన రాజకీయ దిశగా అడుగులు**

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. "కవితమ్మ గారిపై జరిగినది ముమ్మాటికీ రాజకీయ కుట్రేనని నేడు న్యాయస్థానం తీర్పుతో తేలిపోయింది. అగ్నిపరీక్షలో నెగ్గిన మేలిమి బంగారంలా కవితమ్మ గారు బయటకు వచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజా సేవే లక్ష్యంగా ఏర్పాటు చేయ-ంబోయే నూతన రాజకీయ పార్టీకి శ్రీవారి ఆశీస్సులు ఉండాలని ఈ మొక్కుబడి యాత్ర చేపట్టినట్లు" తెలిపారు.

**రేపు శ్రీవారి దర్శనం**

భారీ అనుచర గణంతో అలిపిరి మెట్ల మార్గం ద్వారా నడక సాగించిన కవిత తిరుమల చేరుకున్నారు. 6వ తేదీన ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని, న్యాయ విజయం మరియు రాజకీయ భవిష్యత్తుపై భగవంతుని ఆశీస్సుల కోసం ఈ యాత్ర ప్రాధాన్యత సంతరించుకుందని పాండురంగారెడ్డి అన్నారు.

## ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి.

● అప్రమత్తతో సైబర్ నేరాల బారిన పడకుండా అడ్డుకోగలం.ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్,

● ఏపీకే ఫైల్స్,నకిలీ వెబ్సైట్స్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటి నూతన పద్ధతులలో మోసం చేస్తున్న సైబర్ క్రైమ్ నేరగాళ్లు

● మోసపోయామని గ్రహించిన వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సంప్రదించాలి.

● జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS.



**నారాయణపేట, మార్చి,0 5(సమయం న్యూస్) :** ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయో గించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజ లందరికీ అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని ఒక ప్రకటన తెలియజేశారు. ప్రస్తుతం సమా జంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హావర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని తెలియచేశారు. జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ తెలిపారు.

## రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభించిన మధుసూదన్ రెడ్డి



**చేవెళ్ల మార్చ్ 5: (సమయం న్యూస్) :** షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలో అత్తిలి శ్రీనివాస్ రెడ్డి నూతనంగా నిర్మించిన "మీనాక్షి రియల్ ఎస్టేట్" ఆఫీస్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచులు శాంతమ్మ యాదయ్య నాయకులు జనార్దన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సత్తయ్య, జాంగిర్, నర్సింలు, విష్ణువర్ధన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్, కిషోర్, సూర్య, ప్రవీణ్, రవి, శేఖర్, రమేష్, రాఘవేందర్, ప్రశాంత్, గౌస్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు...

## అక్రమంగా నిల్వ ఉంచిన ఎనిమిది ట్రాక్టర్ల ఇసుక సీజ్

● పెద్దముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్



**పెద్దముల్ మండలం,మార్చి 05(సమయం న్యూస్) :** పెద్దముల్ మండలంలోని మదనంతాపూర్ శివారు అడివిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఎనిమిది ట్రాక్టర్ల ఇసుక సీజ్ మదనంతాపూర్ గ్రామ శివారులోని అడివిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఎనిమిది ట్రాక్టర్ల ఇసుక ను నమ్మదగిన సమాచారం మేరకు సీజ్ చేసిన పెద్దేముల్ పోలీస్ మరియు రెవిన్యూ అధికారులు

## శుభ కార్యక్రమం లో పాల్గొన్న యాలాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి.



**యాలాల మండలం, మార్చి,05(సమయం న్యూస్) :** గురువారం యాలాల మండల్ కేంద్రం లో సంగి విట్టల్ కూతురి శారీ పంక్షన్ లో పాల్గొన్న యాలాల మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ మల్కిరెడ్డి శోభారాజు రెడ్డి, 10వ వార్డ్ నెం.గడ్డం బస్వరాజ్ గౌడ్, 6వ.శేఖర్,12వ.ఉమేష్,బాలు, గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, సహాయ కార్యదర్శి గొల్ల చందు, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు అశోక్ నాయి,గొల్ల యాదప్ప, ఉప్పరి భీములు, బుర్నపూరి నర్సిములు, గడ్డం సత్యప్ప గౌడ్, మ్యాదరి వేణు, పేరి మధుసూదన్ రెడ్డి, ప్రకాష్(రేవంత్ రెడ్డి),సంగి శేఖర్, డబ్బా శేఖర్, బాగాని రాజు, వినోద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## విద్యే భవిష్యత్తుకు బంగారు బాట

● గజ్వేల్ రోటరీ క్లబ్ గవర్నర్ రాం ప్రసాద్.



**రాయపోల్, మార్చి 5:** విద్యార్థులు చదువుపైనే పూర్తి దృష్టి పెట్టి కష్టపడి చదివితే భవిష్యత్తు బంగారు మార్గంలో సాగుతుందని గజ్వేల్ రోటరీ క్లబ్ గవర్నర్ రాం ప్రసాద్ సూచించారు. గురువారం రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గజ్వేల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల కంప్యూటర్ ల్యాబ్‌కు 20 ప్లాస్టిక్ కుర్చీలను విద్యార్థుల వినియోగార్థం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితాన్ని తీర్చిదిద్దే కీలకమైన దశ అని తెలిపారు. ఈ సమయంలో క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించవచ్చని అన్నారు. ఐదు సంవత్సరాలు కష్టపడి చదివితే జీవితాంతం సుఖంగా జీవించవచ్చని సూచించారు. విద్య అనేది ప్రతి ఒక్కరి జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధమని, సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపే మార్గదర్శకత్వాన్ని గౌరవిస్తూ మంచి ఫలితాలు సాధించాలని చెప్పారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి కొరత ఉందని,నీటి శుద్ధీకరణ యంత్రం (ఆర్‌వో ప్లాంట్) అవసరం ఉందని రోటరీ క్లబ్ సభ్యులకు వివరించారు. దీనికి స్పందించిన రాం ప్రసాద్ రెండు నెలల్లో పాఠశాలలో ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. రోటరీ క్లబ్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం పాఠశాల అభివృద్ధికి దోహదపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసంపల్లి రాజు, ఉపసర్పంచ్ హనుమంతు రాజు, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జగదీశ్వర్, జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, సెక్రటరీ సాయి రెడ్డి, బాలకృష్ణ, రోటరీ క్లబ్ సభ్యులు కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు మహేందర్ రెడ్డి, పుట్టరాజు, ఉషనగల్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



రాయపోల్ మండలం ఎల్కల్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం పురుష్కరించుకొని ఐదవ తరగతి విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థులకు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాయపోల్ మండల విద్యాధికారి రాజగోపాల్ రెడ్డి హాజరై , సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తు లో ఉన్నత స్థానశీ లో ఉండాలని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిఈఓ గా ఈ. తనుష్, ఎంఈఓ గా కే.అక్షయ్, కాంప్లెక్స్ ఎవీ గా ఎస్.లాస్య, స్కూల్ ఎవీ గా ఎల్.లాస్య మరియు సునైన కౌసర్, లక్ష్మీ ప్రసన్న, కీర్తన, స్వామి,రిషిత , సంతు, ముకేశ్ ఉపాధ్యాయులు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి జెడ్ పి హెచ్ ఎస్ బేగంపేట కాంప్లెక్స్ స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు సంజీవ్,జన్రా యాదగిరి హాజరు కావడం జరిగింది. స్కూల్ ఎవీ నాగభూషణం, ఉపాధ్యాయులు నరసింహ,నరేష్, కరుణాకర్,అండాలు, మహాలక్ష్మిగారు పాల్గొన్నారు.

## నాగిలి కొండ రేషన్ డీలర్ పై క్రిమినల్ కేసు



**ఖమ్మం , మార్చి 5 : ( సమయం న్యూస్ )** జిల్లాలోని చింతకాని మండలం నాగలికొండ గ్రామం లో రేషన్ డీలర్ పై సివిల్ సప్లై అధికారులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. గురువారం నాగలికొండ గ్రామంలో రేషన్ షాపును సివిల్ సప్లై అధికారి తన సిబ్బందితో అకస్మిక చేపట్టారు. ఈ సందర్భంగా 112.61 క్వింటాళ్ల సరుకు గాను కేవలం 52.50 క్వింటాళ్ల సరుకు మాత్రమే ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అనగా 60.11 క్వింటాళ్ల సరుకు తక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు. ఇది పేదల హక్కులను హరించే తీవ్రమైన నేరంగా పరిగణిస్తూ 6 ఏ , క్రిమినల్ కేసు నమోదు చేశారు. జిల్లాలోని రేషన్ డీలర్లు సక్రమంగా రేషన్ బియ్యం పంపిణీ చేయాలని , నిల్వలలో తేడా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని రేషన్ లలో నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని , నిబంధనలు ఉల్లంఘిస్తే ఎలాంటి వయసులు బాటులు ఇవ్వమని స్పష్టం చేశారు.

## వీడుకోలు సమావేశాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

- కోస్గి సిఐ సైదులు
- డీజే వినియోగానికి అనుమతి లేదు
- ఎవరైనా డీజే సౌండ్ పెట్టినట్లయితే సదరు స్కూల్ పై,
- డీజే యజమానిపై చట్టపరమైన చర్యలు తప్పవు: సీఐ సైదులు



**కోస్గి మున్సిపల్(మం)05(సమయం న్యూస్) :** ప్రస్తుతం 10 వ తరగతి విద్య సం,, ముగుస్తున్న తరుణంలో చాలా పాఠశాలలో (ప్రభుత్వ మరియు ప్రైవేటు) 10 వ తరగతి విద్యార్థులకు వీడుకోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. చాలా చోట్ల ఈ కార్యక్రమానికి డీజే సౌండ్ పెడుతున్నారు. ఈ డీజే సిస్టమ్ పెట్టడం వల్ల శబ్ద కాలుష్యా పెరిగి చిన్న పిల్లలు, వృద్దులు మరియు రొగులు తీవ్ర ఇబ్బందులు పడతారని మరియు హార్ట్ఎటాక్ లు వచ్చే ప్రమాదం ఉందని అలాగే విద్యార్దులను తప్పు దారి పట్టించే పరిస్థితులను సృష్టిస్తుందని అందువల్ల డీజే వినియోగానికి అనుమతి లేదని తెలియచేస్తూ ఎవరైన డీజె సౌండ్ పెట్టినట్లయితే సదరు స్కూల్ పై మరియు డీజే యజమాని పై చట్ట పరమైన చర్య తీసుకోబడుతుందని తెలియజేస్తూ 10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలియజేయడమైనది.

## గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణ కోసం సర్పంచులు సహకరించాలి


- కోస్గీ సీఐ సైదులు
- ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం సీఐ
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఆదేశాల మేరకు




**మద్దూరు మున్సిపల్,05(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో మండల పరిధిలోని సర్పంచులు, గ్రామ పెద్దలు, దేవాలయాల ఆర్గనైజర్స్‌తో కోస్గీ సీఐ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామాల్లో భద్రతపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఐ సైదులు మాట్లాడుతూ.... గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో సర్పంచులు, గ్రామ పెద్దలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. గ్రామాల్లో భద్రతను బలోపేతం చేయడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఇటీవల దేవాలయాల్లో జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో గ్రామాల్లోని దేవాలయాల వద్ద ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు గ్రామాలకు వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణకు గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచులు, గ్రామ పెద్దలు, దేవాలయాల నిర్వాహకులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నారాయణపేట ఆధ్వర్యంలో

- బాల్య వివాహాలు పై అవగాహన కల్పించిన ...
- పెర లీగల్ వాలంటరీ ఎస్.హజమ్మ



**ఉట్కూర్ మండలం, మార్చి,05(సమయం న్యూస్) :** ఉట్కూర్ అంబేడ్కర్ కళ భవనం లొ జిల్లా న్యాయ అధికార సేవ సవస్థ నారాయనపేట్ అధ్వర్యంలో పెర లీగల్ వాలంటీర్ ఎస్.హాజమ్మ బాల్య వివాహాల పై బాల కార్మిక వ్యవస్థ పై చైల్డ్ రైట్స్ పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలని బాల్య వివాహాలు చేయటం చట్టవిరుద్ధం 18 స0 అయినా తరవాత నే పెళ్ళిళ్ళు. చేయాలీ చట్టాలను అందరూ గౌరవించాలి ఆడపిల్లలకు చువుకోడానికి పెరెంట్స్. సమాజం. సహకరించాలి బాల్య వివాహాలు లేని సమాజం కోసం కృషిచేయాలని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రామ ప్రజలు గోపాల్ శ్రీశైలం శ్రీనివాస్ వెంకటేష్ ,ఉమా, వర్షా పాల్గొన్నారు

## నాలుగో వార్డులో విద్యుత్ సమస్యకు త్వరితగతిన పరిష్కారం



**పటాన్ చెరు (జిన్నారం), మార్చి 5 (సమయం న్యూస్):** జిన్నారం మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు స్థానిక కౌన్సిలర్ స్వప్న రాజేందర్ రెడ్డి తెలిపారు. వార్డులో ఏర్పడిన విద్యుత్ అంతరాయ సమస్యను ఆయన వెంటనే పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో గుమ్మడిదల విద్యుత్ శాఖ ఏడి దుర్గాప్రసాద్ స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టారు. వార్డులో ఉన్న సమస్యను తాత్కాలికంగా పరిష్కరించడంతో పాటు త్వరలోనే కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరియు అవసరమైన కేబుల్ మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం తగిన స్థలాన్ని చూపిస్తే వెంటనే ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నాలుగో వార్డులో విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్య నెలకొని ఉండగా, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశముందని అధికారులు తెలిపారు. విద్యుత్ సమస్య పరిష్కారానికి చురుకుగా స్పందించిన కౌన్సిలర్ స్వప్న రాజేందర్ రెడ్డిని వార్డు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల శ్రీనివాస్, బాలుచారి, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిగి మండలంలోని గడసింగాపూర్ రైతు వేదిక

- (అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) ఆధ్వర్యంలో రైతులు మరియు శాస్త్రవేత్తల చర్చ
- గోష్టి మరియు ఖరీఫ్(వానకాలం) 2026-27 పంటల సాగు సంసిద్ధత కార్యక్రమం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇంచార్జీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆ జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం




**పరిగి మండలం, మార్చి 05(సమయం న్యూస్) :** గోష్టి మరియు ఖరీఫ్( వానకాలం) 2026– 27 పంటల సాగు సంసిద్ధత కార్యక్రమం ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆ జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ( ఆత్మ ) ప్రాముఖ్యత గురించి చాలా చక్కగా వివరించారు , వ్యవసాయ శాఖలో,జిల్లా స్థాయిలో ఆత్మ ప్రాముఖ్యత మరియు డివిజన్ స్థాయిలో ఆత్మ ప్రాముఖ్యత,వారి వారి స్థాయిలో చేయవలసిన వివిధ కార్యక్రముల గురించి , డిమాంట్రేషన్ అంటే ఏమిటి, అవి ఎక్కడ చేయాలి? ఎటువంటి రైతు దగ్గర చేయాలి, చేసిన తర్వాత ఆ గ్రామస్థాయిలో రైతులందరికీ తెలియచేయాలి అని ,ట్రైనింగ్స్ ,ఎక్స్పోజర్ విజిట్స్, కెపాసిటీ బిల్డింగ్స్, ఆర్ పి ఎల్ ట్రైనింగ్ అని చాలా చక్కగా గురించి వివరించారు , ఆత్మ లో బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ సభ్యులను ఉద్దేశించి ఆత్మ లో వాళ్ళ ఇంపార్టెన్స్ గురించి, వారి విధుల గురించి వారి ప్రాముఖ్యత ను వివరించారు. ఏ డీ ఏ టెక్నికల్ సందీప్ వ్యవసాయ శాఖలో వివిధ స్కీముల గురించి వాటి ప్రాముఖ్యతల గురించి, నేటి సమాజంలో వాటి అవసరాల గురించి .ప్రత్యేకంగా డ్రోన్ల గురించి ఎలా పిచికారి చేయాలి ,ఎంత శాతం సబ్సిడీ ఉంది అని,చాలా క్లియర్ గా వివరించారు. ఏడీఏ కొడంగల్ మరియు – పరిగి ఇంచార్జి శంకర రాథోడ్ వ్యవసాయ శాఖలో శాస్త్రవేత్తలు వారి పనితనం , ప్రాముఖ్యతను క్లియర్గా వివరించారు. ఉదాహరణగా గ్రేప్ పంటలో సీడ్లెస్ వెరైటీస్ మరియు సీడ్ వెరైటీస్ ల గురించి ఉదారించుతూ క్లియర్గా వివరించారు ముఖ్యంగా రైతులు మరియు శాస్త్రవేత్తల చర్చ గోష్టిక కార్యక్రమానికి వచ్చిన మధుశేఖర్ పంటల నిర్వహణ, విత్తనాల ఎంపిక, ఎరువుల వినియోగం వంటి ముఖ్య విషయాలపై సూచనలు చేశారు. వివిధ రకాల వరి వం గడాలు వాటి కాలపరిమితి వాటిలో ఉన్న పోషక విలువలు, కొత్త వంగడాల గురించి చాలా చక్కగా వివరించారు మరియు రాజశేఖర్ రెడ్డి వివిధ రకాల పంటలలో చీడపీడల గురించి వివరించారు. చిడపిడాలను వాటిని నివారించాలంటే ఏ రకమైన పిచికారీలు చేయాలి, ఏ రకమైన పురుగు మందులు వాడాలి వాటి గురించి క్లియర్గా వివరించడం జరిగింది. హార్టికల్చర్ ఆఫీసర్ సురేందర్ నాథ్ హార్టికల్చర్ లో గల వివిధ రకాల వివిధ రకాల స్కీం ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పరిగి డివిజన్ లోని మండల వ్యవసాయ అధికారులు ,కొడంగల్ డివిజన్ నందుగల మండల వ్యవసాయ అధికా రులు ,పాలు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు డైరెక్టా శాస్త్రవేత్తలతో వ్యవసాయంలో వారికున్న సం దేహాలను నివృతి చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిగి డివిజన్ లోని మండల వ్యవసాయ అధికారులు ,కొడంగల్ డివిజన్ నందుగల మండల వ్యవసాయ అధి కారులు ,పాలు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరిగి మరియు కొడంగల్ డివిజన్ లోని బ్లాక్ ఫార్మర్స్ అడ్వై జరీ కమిటీ,( దీఫీఘాజ) సభ్యులు పాల్గొనడం జరిగిం ది,మరియు పరిగి మండలంలోని ఎఇఓ లు, పరిగి మరి యు కోడంగల్ డివిజన్ లోని ఏటీఎం బీటీఎం లు, గడిసింగాపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- న్యూలాండ్ సౌజన్యంతో 57 లక్షల సిఎస్ఆర్ నిధులతో నాలుగు డిజిటల్ తరగతి గదుల భవన నిర్మాణం
- ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే - పరిశ్రమల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి 30 నుండి 40 లక్షల ఇన్సూరెన్స్
- ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**పటాన్ చెరు (జిన్నారం), మార్చి5, (సమయం న్యూస్):** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మున్సిపల్ కేంద్రంలో న్యూల్యాండ్ పరిశ్రమ సౌజన్యంతో 57 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన నాలుగు డిజిటల్ తరగతి గదులను గురువారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి అభివృద్ధికి బాటలు వేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు రాబోయే రోజుల్లో కార్పొరేట్ విద్యకు సమానంగా పేదవారికి విద్యాబోధనలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. 12 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల ఆడ పిల్లలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానికి అనుగుణంగా నియోజక వర్గ వ్యాప్తంగా పిల్లలకు వ్యాక్సిన్ ఇవ్వడానికి ప్రణాళికలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తున్న న్యూల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులకు ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. స్థానిక ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ స్థానికులకు ఉపాధి అవకాశాల కల్పనకు పదవ తరగతి ఇంటర్ చదివిన నిరుద్యోగ యువతకు ఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించి వారికి స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే చేయంగా పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పరిశ్రమలలో పని చేసే ప్రతి కార్మికుడికి 30 నుండి 40 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు. పరిశ్రమ ప్రతినిధులు అభివృద్ధిలో మొదటి ప్రాధాన్యత చదువు, పచ్చదనం, పరిశుభ్రతలకు ఇవ్వాలని ఆయన అన్నారు. విద్యార్థులకు తోడ్పాటు అందించడంలో న్యూల్యాండ్ పరిశ్రమ ముందు భాగంలో ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నక్కిర్తి జనార్ధన్,వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి, కమీషనర్ తిరుపతి, కౌన్సిలర్ లు,న్యూల్యాండ్ ప్రతినిధులు డి.వి.రెడ్డి, హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ సూర్య భగవాన్, ఢిల్లీ ప్రసాద్, సిఎస్ఆర్ ఆక్టివిటి అసిస్టెంట్ మేనేజర్ యాదగిరి, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ను ప్రారంభించిన గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారు
- గ్రామాభివృద్దే మా లక్ష్యం : సర్పంచ్ పోలేపల్లి సందీప్ గౌడ్
- అప్పరెడ్డి గూడ లింగారెడ్డిగూడ గ్రామాలను సమస్యలేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం : సర్పంచ్
- గ్రామ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే మమ్మల్ని సంప్రదించండి
- సర్పంచ్ పోలేపల్లి సందీప్ గౌడ్,నూతన పాలకవర్గం



**చేవెళ్ల మార్చ్: 5 ( సమయం న్యూస్) :** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల్ అప్పరెడ్డిగూడెం గ్రామంలో నూతన వాటర్ ఫిల్టర్ ప్లాంటు, సర్పంచ్ పోలేపల్లి సందీప్ గౌడ్, డిప్యూటీ సర్పంచ్ శరత్ నూతన పాలకవర్గ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ నూతన వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ద్వారా ప్రజల త్రాగునీటి కష్టాలు తీరబోతున్నాయి. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడకు నీరు ముఖ్యమైందని అన్నారు. ఎలక్షన్ సందర్భంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈరోజు అప్పరెడ్డి గూడ గ్రామ ప్రజలకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసిన సర్పంచ్ సందీప్ గౌడ్ గొప్ప మనసు అని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న సర్పంచ్ సందీప్ గౌడ్ ను సంప్రదించి సమస్యలను తీర్చుకోవాలని అన్నారు. రాబోవు రోజుల్లో ఈ రెండు గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లను ఇంకా కొన్ని కేటాయిస్తామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నాయి కాబట్టి అప్పారెడ్డి గూడ లింగారెడ్డిగూడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోలేపల్లి సందీప్ గౌడ్, డిప్యూటీ సర్పంచ్ శరత్ మాట్లాడుతూ ఎలక్షన్స్ సందర్భంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం, గ్రామంలో ఉన్న ముఖ్యమైన త్రాగునీటి సమస్యను ఈ వాటర్ ఫిల్టర్ ద్వారా తీర్చబోతున్నామని అన్నారు. కలుషితమైన నీటిని త్రాగడం ద్వారా ప్రజలు అనారోగ్య బారిన పడి నాన్న అవస్థలకు గురికావాల్సి వచ్చేది. గ్రామంలోని ప్రజలు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా జీవించడానికి ఈ వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రోగాల బారిన పడకుండా శుద్ధమైన మంచినీటిని వినియోగించడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనేక రకాల రోగాలు వ్యాపించడానికి నీరు ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో నీరు ఎక్కువగా త్రాగడం జరుగుతుంది కాబట్టి గ్రామ ప్రజలు ఈ వాటర్ ఫిట్టర్ ప్లాన్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామంలో ఇంకేమైనా సమస్యలు ఉంటే గ్రామసభల్లో నూతన పాలకవర్గంతో చర్చించి విడతల వారీగా పరిష్కరిస్తామని అన్నారు. గ్రామ ప్రజలు ఎవరు దిగులు చెందకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,ఎఇ శ్రీనివాస్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు,డిప్యూటీ సర్పంచ్ శరత్,పోలేపల్లి లక్ష్మమ్మ, జగదీష్ గౌడ్, మల్లేపల్లి లావణ్య, పత్తి మల్లేష్, పత్తి, సుజాత, కందివనం సరిత జైపాల్ గౌడ్, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వరల్డ్ కప్ షాక్..

## పాపం ఆఫ్ఘన్ క్రికెట్ టీం కెప్టెన్ ఔట్!

## కొత్త సారథి ఎవరంటే?

**ఢిల్లీ:** ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. టీ20 వరల్డ్ కప్ 2026లో జట్టు పేలవ ప్రదర్శన నేపథ్యంలో కెప్టెన్సీలో మార్పులు చేస్తూ కీలక ప్రకటన విడుదల చేసింది. స్టార్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ స్థానంలో యువ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ ను ఆఫ్ఘనిస్థాన్ టీ20 జట్టు కొత్త కెప్టెన్‌గా నియమించింది. టీ20 వరల్డ్ కప్ 2026లో గ్రూప్ 'డి'లో ఉన్న ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఘోరంగా విఫలమైంది. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం రెండింటిలో మాత్రమే విజయం సాధించి, మొదటి రౌండ్‌లోనే ఈ మెగాటోర్నీ నుంచి ఆఫ్ఘన్ నిష్క్రమించింది. రషీద్ ఖాన్ నేతృత్వంలోని జట్టు ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో బోర్డు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

### ఎవరీ ఇబ్రహీం జద్రాన్..


డిసెంబర్ 12, 2001 ఖోస్త్, ఆఫ్ఘనిస్థాన్‌లో జన్మించిన ఇబ్రహీం జద్రాన్ ఆఫ్ఘన్ జట్టులో నమ్మదగ్గ ఓపెనర్‌గా పేరు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఆయన వయస్సు 24 ఏళ్ల 83 రోజులు. ఇబ్రహీం జద్రాన్ క్రికెట్ ప్రస్థానం పరిశీలిస్తే.. కుడిచేతి వాటం బ్యాటర్, పార్ట్ టైమ్ మీడియం పేస్ బౌలర్‌గా జట్టుకు సేవలందిస్తున్నాడు. ఇబ్రహీం జద్రాన్ ప్రస్తుతం ఆఫ్ఘన్ జట్టులో కీలక ఓపెనర్‌గా మూడు ఫార్మాట్లలోనూ రాణిస్తున్నాడు. ఇప్పటివరకు ఇబ్రహీం జద్రాన్ తన టీ20 కెరీర్‌లో అద్భుతమైన గణాంకాలను నమోదు చేశాడు. ఆడిన 65 మ్యాచుల్లో 1865 పరుగులు, 33.30 సగటు, 114.83 స్ట్రైక్ రేట్‌ను నెలకొల్పాడు. ఇందులో 16 అర్ధ సెంచరీలు కూడా ఉన్నాయి.

### ఇబ్రహీం రికార్డులు ఇవే:

ఇబ్రహీం కేవలం టీ20ల్లోనే కాకుండా టెస్టులు, వన్డేల్లోనూ నిలకడగా రాణిస్తున్నాడు.. ఇప్పటి వరకు 8 టెస్టు మ్యాచులు ఆడి 602 పరుగులు (సగటు: 37.62) నమోదు చేశాడు. అలాగే 39 వన్డే మ్యాచుల్లో 1869 పరుగులు (సగటు: 51.91) చేశాడు. టీ20ల విషయానికి వస్తే.. 65 మ్యాచుల్లో 1865 పరుగులు (సగటు: 33.30) చేశాడు. 2026 వరల్డ్ కప్ వైఫల్యం తర్వాత ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్‌ను మళ్లీ గాడిలో పెట్టాల్సిన భారీ బాధ్యత ఇప్పుడు ఇబ్రహీం భుజస్కంధాలపై ఉందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# క్యూరేటర్‌తో గంభీర్ వాగ్వాదం

**ముంబై:** ముంబైలోని ప్రతిష్టాత్మక వాంఖడే స్టేడియంలో టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్‌కు ఆతిథ్యమిస్తోంది. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న ఈ హై వోల్టేజ్ పోరుకు ముందు పిచ్ రిపోర్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా వాంఖడే పిచ్ బ్యాటర్లకు స్వర్గధామంలా ఉంటుంది, కానీ ఈసారి బయటకు వచ్చిన పిచ్ దృశ్యాలు టీమిండియా మేనేజ్‌మెంట్‌ను కాస్త కలవరపెడుతున్నాయి. పిచ్‌పై స్పష్టంగా కనిపిస్తున్న పచ్చని గడ్డి, పేస్ బౌలర్లకు వరంగా మారేలా కనిపిస్తోంది. పిచ్ కండిషన్స్ చూసిన భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, పిచ్ క్యూరేటర్‌తో తీవ్రంగా చర్చించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. మంగళవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్ సమయంలో గంభీర్ క్యూరేటర్‌తో చాలా సీరియస్‌గా మాట్లాడటం, అసంతృప్తి వ్యక్తం చేయడం వంటి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పిచ్‌పై గడ్డి ఉండటం వల్ల బంతి అనూహ్యంగా స్వింగ్ అయ్యే అవకాశం ఉంటుంది. ఇదే జరిగితే ఇంగ్లాండ్ పేసర్లు జోఫ్రా ఆర్చర్, మార్క్ ఉడ్ వంటి వారు భారత టాప్ ఆర్డర్‌ను ఇబ్బంది పెట్టే ప్రమాదం ఉంది.వాంఖడే స్టేడియం చరిత్రను పరిశీలిస్తే, ఇక్కడ ఛేజింగ్ చేయడం సులభమని పేరుంది. కానీ ఈ గడ్డి పిచ్ కనుక మారకపోతే, టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుని ప్రత్యర్థిని దెబ్బకొట్టాలని చూస్తుంది. ఇంగ్లాండ్ ఆటగాళ్లకు ఐపీఎల్ వల్ల ఇక్కడి పరిస్థితులపై మంచి అవగాహన ఉంది. ఒకవేళ పిచ్ పేసర్లకు అనుకూలిస్తే, ఇంగ్లాండ్ బౌలింగ్ అటాక్ భారత్‌కు కఠిన సవాల్ విసరడం ఖాయం. మరోవైపు భారత్ కూడా జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లపై భారీ ఆశలు పెట్టుకుంది. ఈ పిచ్ వివాదంపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. సొంత గడ్డపై జరుగుతున్న మ్యాచ్‌లో మనకు అనుకూలమైన స్పిన్ పిచ్ కాకుండా, పేస్ ఫ్రెండ్లీ పిచ్‌ను సిద్ధం చేయడం ఏంటని కొందరు ప్రశ్నిస్తుంటే, అసలైన పోరు పిచ్‌తో సంబంధం లేకుండా ఆటగాళ్ల ప్రతిభపైనే ఆధారపడి ఉంటుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా, గంభీర్ ఆందోళన చూస్తుంటే మ్యాచ్ గమనాన్ని పిచ్ శాసించబోతోందని స్పష్టమవుతోంది.






# ఫైనల్‌కు చేరిన టీమిండియా

- 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై భారత్ విజయం
- భారత్-253/7.. ఇంగ్లండ్-246/7

**ముంబై:** టీ20 ప్రపంచకప్‌లో భారత క్రికెట్ జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. రెండో సెమీఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌తో జరిగిన హై-స్కోరింగ్ మ్యాచ్‌లో సూర్యకుమార్ సేన 7 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో తొలిసారి భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య టైటిల్ పోరు జరగనుంది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 253 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం 254 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌ను భారత బౌలర్లు కట్టడి చేశారు. ఇంగ్లండ్ ఓపెనర్లు బట్లర్ (25), సాల్ట్ (5) త్వరగానే అవుట్ అయినప్పటికీ, యువ బ్యాటర్ జాకబ్ బెతెల్ (105) వీరోచిత సెంచరీతో భారత్‌ను వణికించాడు. కేవలం 48 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో సెంచరీ బాదిన బెథెల్, విల్ జాక్స్‌తో కలిసి 77 పరుగులు, శామ్ కరన్‌తో కలిసి 50 పరుగుల భాగస్వామ్యాలను నెలకొల్పి ఇంగ్లండ్‌ను విజయం అంచులకు తీసుకెళ్లాడు. కానీ.. మ్యాచ్ ఉత్కంఠగా మారుతున్న సమయంలో భారత ఫీల్డింగ్, ముఖ్యంగా అక్షర్ పటేల్ పట్టిన క్యాచ్‌లు మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాయి. హ్యారీ బ్రూక్ ఇచ్చిన కష్టమైన క్యాచ్‌ను పరుగెత్తుకుంటూ వెనక్కి వెళ్లి అక్షర్ అందుకోవడం హైలైట్‌గా నిలిచింది. అలాగే విల్ జాక్స్ అవుట్ అయిన సమయంలో అక్షర్, దూబేలు కలిసి చేసిన రిలే క్యాచ్ స్టేడియంను హోరెత్తించింది. చివరి ఓవర్లో ఇంగ్లండ్ విజయానికి 30 పరుగులు అవసరమవ్వగా, సూర్యకుమార్ యాదవ్ బంతిని శివమ్ దూబే చేతికి ఇచ్చాడు. మొదటి బంతికే ప్రమాదకరంగా మారిన బెతెల్ రనౌట్ కావడంతో భారత్ ఊపిరి పీల్చుకుంది. ఆ తర్వాత జోఫ్రా ఆర్చర్ వరుసగా మూడు సిక్సర్లు బాదినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో ఇంగ్లండ్ 246/7 పరుగులకు పరిమితమైంది. హార్దిక్ పాండ్యా కీలక సమయంలో శామ్ కరన్ వికెట్ తీయడంతో పాటు 2 వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్ వేగాన్ని అడ్డుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా తన 4 ఓవర్లలో కేవలం 33 పరుగులు ఇచ్చి హ్యారీ బ్రూక్ వికెట్ తీసి ఇంగ్లండ్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. అర్ష్‌దీప్ సింగ్ భారీగా పరుగులు ఇచ్చుకున్నప్పటికీ విల్ జాక్స్ వికెట్ తీసి కీలక బ్రేక్ ఇచ్చాడు. అద్భుతమైన బ్యాటింగ్, చురుకైన ఫీల్డింగ్, సమయస్ఫూర్తితో కూడిన బౌలింగ్‌తో టీమిండియా ఫైనల్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు అందరి కళ్లు న్యూజిలాండ్‌తో జరగబోయే గ్రాండ్ ఫైనల్‌పైనే ఉన్నాయి.

## రఫ్ఫాడించిన సంజు, దూబే..

ముంబై: ట20 వరల్డ్ కప్ 2026 రెండవ సెమీ-ఫైనల్ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరుగుతోంది. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 07 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. ఇంగ్లండ్ కు 254 పరుగుల భారీ టార్గెట్ ను నిర్దేశించింది. సంజు సామ్సన్ , అభిషేక్ శర్మ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అభిషేక్ మంచి ఫామ్‌లో ఉన్నట్లు కనిపించాడు. కానీ 9 పరుగులకే విల్ జాక్స్ చేతిలో ఔటయ్యాడు. ఆ తర్వాత సంజు, ఇషాన్ జాగ్రత్తగా ఆడి పవర్‌ప్లేలో (6 ఓవర్లు) స్కోరును 67/1కి తీసుకెళ్లారు. పవర్‌ప్లే ముగిసిన వెంటనే, సంజు 26 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారత్ 8.3 ఓవర్లలో 100 పరుగులు సాధించింది, ఇది ట20 ప్రపంచ కప్ నాకౌట్‌లో ఒక జట్టు చేసిన





రెండవ వేగవంతమైన స్కోరు, నిన్న (మార్చి 4) దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ 7.5 ఓవర్లలో 100 పరుగులు చేసిన విషయం తెలిసిందే. ఇషాన్ కిషన్ (39) మంచి ఫామ్‌లో కనిపించాడు, కానీ ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో పెద్ద షాట్‌కు దిగాడు. విల్ జాక్స్ లాంగ్-ఆఫ్‌లో అద్భుతమైన క్యాచ్ తీసుకున్నాడు. ఇషాన్ అవుట్ కావడంతో భారత స్కోరు 117/2కి తగ్గింది. ఆ తర్వాత సంజు దుబేతో కలిసి ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. కానీ విల్ జాక్స్ వేసిన బంతిని సంజు ఇన్సైడ్-అవుట్ షాట్ కోసం కొట్టాడు. సామ్సన్ 42 బంతుల్లో 89 పరుగులు చేసి సెంచరీ మిస్ అయ్యాడు. సంజు అవుట్ అయ్యాడు. సూర్యకుమార్ యాదవ్‌ను కూడా ఆదిల్ రషీద్ అవుట్ చేశాడు. శివమ్ దూబే రనౌట్ అయ్యాడు. 25 బంతుల్లో 43 పరుగులు చేశాడు. నాలుగు సిక్సర్లు, ఒక ఫోర్ కొట్టాడు. ఆరో వికెట్ తిలక్ వర్మ రూపంలో పడిపోయింది. 7 బంతుల్లో 03 సిక్సర్లతో 21 పరుగులు చేశాడు. ఏడవ వికెట్ హార్దిక్ పాండ్యా 27 పరుగులు చేశాడు.

# ఐపీఎల్ షెడ్యూల్ ముక్కలుగా ఎందుకు?

- ఐపీఎల్ షెడ్యూల్ ముక్కలుగా ఎందుకు?
- ఐపీఎల్‌షెడ్యూల్‌పై అసెంబ్లీ ఎన్నికల ప్రభావం
- టీ20 వరల్డ్ కప్, స్టేడియంల ఏర్పాట్లపై సన్నాహాలు
- ఇతర ఫ్రాంచైజీల హోమ్ గ్రౌండ్ సమస్యలు
- షెడ్యూల్ రిలీజ్ సమయం.. ప్రారంభ తేదీ

**ఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2026 (ఐపీఎల్19) సందడి మొదలైంది. అయితే, గతంలోలా కాకుండా ఈసారి బీసీసీఐ పూర్తి షెడ్యూల్‌ను ఒకేసారి ప్రకటించకుండా, రెండు విడతలుగా విడుదల చేస్తోంది. మార్చి 6 లేదా 7న మొదటి విడత షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఈ వినూత్న నిర్ణయం వెనుక ఉన్న బలమైన కారణాలను పరిశీలిస్తే...




### 1. అసెంబ్లీ ఎన్నికల ప్రభావం


ఈ ఏడాది ఐపీఎల్ జరిగే సమయంలోనే పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళ , పుదుచ్చేరి వంటి కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాష్ట్రాల్లో కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ వంటి జట్లకు భారీ ఫ్యాన్ బేస్ ఉంది. ఎన్నికల నిర్వహణలో పోలీసులు , భద్రతా బలగాలు నిమగ్నమై ఉండటం వల్ల, అదే సమయంలో స్టేడియంల వద్ద భారీ భద్రతను కల్పించడం సవాలుగా మారుతుంది. అందుకే కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ తేదీలను ప్రకటించిన తర్వాతే, ఆయా నగరాల్లో మ్యాచ్‌ల నిర్వహణపై క్లారిటీ వస్తుందని బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది.

### 2.ట20 వరల్డ్ కప్ , స్టేడియంల సర్దుబాటు

ఐపీఎల్ ప్రారంభానికి కొద్దిరోజుల ముందే (మార్చి 8) ఐసీసీ టీ20 వరల్డ్ కప్ ముగుస్తుంది. అహ్మదాబాద్, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా , చెన్నై వంటి ప్రధాన స్టేడియంలు ప్రస్తుతం వరల్డ్ కప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ స్టేడియంలను అంతర్జాతీయ టోర్నమెంట్ మోడ్ నుండి ఐపీఎల్ బ్రాండింగ్‌కు మార్చడానికి, పిచ్‌లను తిరిగి సిద్ధం చేయడానికి గ్రౌండ్ స్టాఫ్‌కు కొంత సమయం అవసరం. రెండు విడతల షెడ్యూల్ వల్ల ఆయా స్టేడియంలకు తగినంత సమయం దొరుకుతుంది.

### 3. ఇతర ఫ్రాంచైజీల హోమ్ గ్రౌండ్ సమస్యలు

రాజస్థాన్ రాయల్స్ తమ హోమ్ గ్రౌండ్ అయిన జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంకు సంబంధించి కొన్ని సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటోంది. దీంతో వారు కొన్ని మ్యాచ్‌లను గౌహతి లేదా పూణేలో నిర్వహించే ఆలోచనలో ఉన్నారు. అలాగే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా తమ హోమ్ మ్యాచులలో కొన్నింటిని రాయ్‌పూర్‌లో నిర్వహించాలని భావిస్తోంది. ఇలాంటి వేదికల మార్పులపై స్పష్టత రావడానికి కూడా కొంత సమయం పడుతుంది. మొదటి విడతలో సుమారు 15-20 రోజుల మ్యాచ్‌ల షెడ్యూల్ విడుదల కానుంది. ఎన్నికల తేదీల ప్రకటన తర్వాత మే 31న జరిగే ఫైనల్ వరకు పూర్తి షెడ్యూల్ అందుబాటులోకి వస్తుంది. మార్చి 28 నుంచి ఐపీఎల్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.



# గ్లింప్స్‌తోనే భయపెట్టిన నాగచైతన్య

'అతీంద్రియ శక్తి మేల్కొన్నప్పుడు..సృష్టి ధర్మం తప్పినప్పుడు..విధి ఒక వృషకర్మను ఎంచుకుంటుంది' అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో 'వృషకర్మ' గ్లింప్స్ రిలీజ్ అయింది. 'విరూపాక్ష'ఫేం కార్తిక్ దండు దర్శకత్వంలో నాగచైతన్య హీరోగా నటించిన తాజా చిత్రం 'వృషకర్మ'. ఇందులో చైతూకి జోడీగా మీనాక్షి చౌదరి నటిస్తోంది. జయరామ్, స్పర్ష్ శ్రీవాస్తవ, సత్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా రిలీజ్ అయిన ఈ మూవీ గ్లింప్స్‌లో నాగ చైతన్య లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. గత చిత్రాలతో పోలిస్తే ఆయన బాడీ లాంగ్వేజ్ గ్రేడ్ చాలా కొత్తగా ఉంది. గ్లింప్స్‌తోనే భయపెట్టేశారు. అజనీష్ లోక్‌నాథ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ గ్లింప్స్‌కు ప్రాణం పోసింది. బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ , సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# శివాజీ కొత్త సినిమాకి సూపర్ ఆఫర్

టాలీవుడ్ ఇండస్ట్రీలో హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న వారిలో శివాజీ, లయ కూడా ఉంటారు. వీరిద్దరూ చాలా సంవత్సరాల తర్వాత సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని అనే చిత్రంలో కలిసి నటించారు.సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై శివాజీ నిర్మించాడు. ఈ సినిమాని మొదట ఈటీవీ విన్ ఓటీటీలో నేరుగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు సంబంధించిన విడుదల తేదీని కూడా అనౌన్స్ చేశారు. ఆ తర్వాత సడన్గా ఈ చిత్రాన్ని ఓటీటీలో కాకుండా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే ఈ మూవీని మార్చి 6వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. గత కొంతకాలంగా చిన్న సినిమాలకు టికెట్ రేట్లను తగ్గిస్తూ వస్తున్న విషయం మనకు తెలిసిందే. దానితో కంటెంట్ బాగున్న చిన్న సినిమాలకు మంచి కలెక్షన్లు వస్తున్నాయి. ఇక సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని మూవీ బృందం కేవలం టికెట్ రేట్లను తగ్గించడం మాత్రమే కాకుండా మరో సూపర్ సాలిడ్ ఆఫర్ను కూడా అనౌన్స్ చేసింది. తాజాగా ఈ మూవీ యూనిట్ సింగల్ స్క్రీన్ ఉన్న థియేటర్లలో నలుగురు కలిసి టికెట్ తీసుకున్నట్లయితే 499 రూపాయలకే నాలుగు టికెట్లు మరియు ఒక పాప్‌కార్న్ ఇస్తామని, అదే మల్టీప్లెక్స్ థియేటర్లలో నలుగురికి పాప్‌కార్న్ తో కలిపి టికెట్ ధర కేవలం 699 రూపాయలే అని ప్రకటించారు. మరి ఈ ఆఫర్ ఈ సినిమా కలెక్షన్లపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో చూడాలి.




# మీ చెల్లెలు షాట్ స్కట్ వేసుకుంటే రేప్ చేయాలని మీకు అనిపిస్తుందా

నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వరలక్ష్మీ శరత్‌కుమార్ ఇప్పుడు డైరెక్షన్‌లోకి అడుగు పెట్టింది. ఆమె స్వీయ దర్శకత్వంలో ప్రియమణి, ప్రకాష్ రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సరస్వతి'.మార్చి 6న ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉండటంతో.. ప్రమోషన్స్‌లో జోరు పెంచిన చిత్ర బృందం వరుస ఇంటర్వ్యూస్ ఇస్తున్నారు. ఇందులో భాగంగానే రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వరలక్ష్మి శరత్ కుమార్ మహిళల డ్రెస్సింగ్‌పై షాకింగ్ కామెంట్స్ చేసింది. మహిళలు వేసుకునే బట్టల కారణంగానే చాలా తప్పులు జరుగుతున్నాయని కొంతమంది మెన్స్ అభిప్రాయపడుతున్నారు.. దీనిపై మీరు ఏమంటారు అని యాంకర్ ప్రశ్నించగా.. 'మీకు ఒక చెల్లి ఉంది. ఆ చెల్లి ఒక షాట్ స్కట్ వేసుకుని వెళ్తుంది.. తనని రేప్ చేయాలని మీకు అనిపిస్తుందా? అనిపించదు కదా. ఇప్పుడు మగాళ్లు కూడా ఒక జీన్ ప్యాంట్ ఎంత ఒనీలి ఉంటుంది అంటే బెండ్ చేస్తే మొత్తం తెలుస్తుంది. అలాఅని నేను పోయి వాడిని జంప్ చేసి ఇలా చెయ్, అలా చెయ్ అని చెప్పను కదా.. ఇప్పుడు ఇన్నర్ వేర్ అనేది అందరూ ఉపయోగిస్తారు. మీరు కూడా చెడ్డీలు వేసుకుంటారు. మీది అందరికి కనిపిస్తది పర్వాలేదు. కానీ ఒక ఉమెన్ ది బ్రా స్ట్రాప్ బయటకు కనిపిస్తే చాలు గోల గోల చేస్తారు. లైఫ్ మొత్తం పోయింది అన్నట్లు చేస్తారు. ఏం ఉంది అందులో ఒక ఇన్నర్ వేర్ అంతే కదా. ఊరికే జడ్జ్ చేస్తారు ఎందుకు.. వాళ్ల బాడీ వాళ్ల ఇష్టం కదా. ఇప్పుడు మీ అమ్మతో, చెల్లితో మీకు అలాంటి ఫీల్ లేనప్పుడు బయట అమ్మాయి దగ్గర ఎందుకు ఆ ఫీల్ వస్తుంది' అంటూ ఫైర్ అయింది. ప్రజెంట్ ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సంచనలంగా మారాయి.



# మరో ఓటీటీకి 'లాల్ సలామ్' .. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

తమిళ హీరో రజనీకాంత్ ప్రత్యేక పాత్రలో నటించిన చిత్రం 'లాల్ సలామ్'.. 2024 విడుదలైన ఈ మూవీ ఇప్పటికే సన్ నెక్ట్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే, తాజాగా హిందీ వర్షన్ ఓటీటీలోకి వచ్చేసింది.రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో విష్ణు విశాల్, విక్రాంత్ సంతోష్ ప్రధాన పాత్రల్లో నటించిగా రజనీకాంత్ అతిథి పాత్రలో కనిపించారు. 'లాల్ సలామ్' మూవీ సన్ నెక్ట్స్(రాబఅ చీశు)లో తెలుగు, తమిళ్ వర్షన్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. హిందీ వర్షన్ జియోహాట్‌స్టార్‌లో అందుబాటులో ఉంది. ఈ క్రమంలో తాజాగా హిందీ వర్షన్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియోలో కూడా స్ట్రీమింగ్ అవుతుంది. కానీ, ఈ మూవీని చూడాలంటే అదనంగా రెంట్ చెల్లించాల్సి ఉందని పేర్కొనడం విశేషం. ఇప్పటికే ఒక ఓటీటీలో ఉచితంగా చూసే అవకాశం ఉన్న ఈ మూవీకి అదనంగా రెంట్ చెల్లించేలా షరతు పెట్టడం కాస్త ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సుమారు రూ. 90 కోట్ల బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కేవలం రూ. 52 కోట్లు మాత్రమే రాబట్టి భారీ డిజాస్టర్‌గా మిగిలిపోయింది. 'లాల్ సలామ్' కథ మొత్తం 1990ల కాలం బ్యాక్‌డ్రాప్‌తో నడుస్తోంది. మొయిదీన్ భాయ్ (రజనీకాంత్) కుమారుడు సంషి (విక్రాంత్), గురు (విష్ణు విశాల్) స్నేహితులు. షంషుద్దీన్ (విక్రాంత్)ను క్రికెటర్‌ను చేయాలన్నది తండ్రి కల. అనుకున్నట్లు గానే సంషి రాష్ట్ర రంజీ జట్టుకు ఆడటానికి ఎంపికవుతాడు. ఈ క్రమంలో ఆ ఊళ్లో త్రీస్టార్ – ఎంసీసీ టీమ్స్ మధ్య జరిగే క్రికెట్ ఆటతో రెండు మతాల మధ్య గొడవ మొదలౌతుంది. ఆ గొడవలోనే షంషుద్దీన్ చేతిని నరికేస్తాడు గురు అలియాస్ గురునాథం (విష్ణు విశాల్).. దాడి చేసిన గురు కూడా మొయిదీన్ భాయ్‌కి ప్రాణ స్నేహితుడు అయిన (ఫిలిప్ లివింగ్‌స్టోన్) కుమారుడు కావడం విశేషం. హిందూ ముస్లింలు ఐకమత్యంగా ఉండే ఆ ఊరిలో క్రికెట్ వల్ల మత కల్లోలంగా మారుతుంది. ముంబైలో వ్యాపారావేత్తగా రాణిస్తున్న మొయిద్దీన్ అ గ్రామానికి తిరిగొస్తాడు. కుమారుడి చేయి నరికిన స్నేహితుడి కుటుంబాన్ని మొయిదీన్ ఏం చేస్తాడు..? క్రికెట్‌లో గొడవలకు కారణం ఏంటి..? సంషి, గురు ప్రాణ స్నేహితుల మధ్య చిచ్చు ఎలా మొదలైంది..? తన కొడుకు చేయి నరికిన గురును మొయిద్దీన్ ఏం చేశాడు..? అనేది తెలియాలంటే జూన్ 6న సన్ నెక్ట్స్‌లో లాల్ సలామ్ చూడాల్సిందే.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# సమన్వయంతో విద్యుత్ సేవలు అందించాలి

**- పటాన్ చెరు విద్యుత్ శాఖ డి.ఈ. భాస్కర్ రావు**



**పటాన్ చెరు (జిన్నారం), మార్చి 5 (సమయం న్యూస్):** విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో సేవలు అందించాలని పటాన్‌చెరు విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజినీర్ (డీఈ) భాస్కర్‌రావు సూచించారు. గురువారం జిన్నారం మండలంలోని లక్ష్మీపతి గూడెం గ్రామంలో నిర్వహించిన "ప్రజా బాట" కార్యక్రమంలో భాగంగా ఆయన నేరుగా రైతుల పొలాలకు వెళ్లి విద్యుత్ సంఫరా పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటల ప్రాంతంలో గ్రామ పరిసరాల్లోని వ్యవసాయ భూములను సందర్శించిన డీఈ భాస్కర్‌రావు, విద్యుత్ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ అవసరాలకు సరిపడా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. రైతులతో నేరుగా మాట్లాడిన ఆయన ట్రాన్స్ఫార్మర్ల పనితీరు, విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు, లోపాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. సమస్యలు వచ్చినప్పుడు వెంటనే స్పందించి పరిష్కరించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల లైన్‌మెన్‌లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బందికి డీఈ భాస్కర్‌రావు పలు సూచనలు చేశారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. విద్యుత్ సమస్యల పట్ల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారుల పట్ల విద్యుత్ సిబ్బంది స్నేహపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను సహనంతో వినాలని ఆయన పేర్కొన్నారు. లక్ష్మీపతి గూడెం గ్రామ రైతులు, గ్రామ ప్రజలతో కూడా ఆయన సమావేశమై విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ అవసరాలకు సరిపడా విద్యుత్ అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ఏడీఈ దుర్గాప్రసాద్, జిన్నారం ఏఈ తుకారాం, గ్రామ రైతులు కుమ్మరి కృష్ణ, రాజు, నర్సింహులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యుత్ శాఖ సిబ్బంది కూడా హాజరయ్యారు.

# ఇఫ్తార్ విందులు హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకలు

**- పటాన్ చెరు ఎమ్మెల్యే జిఎంఆర్**



**పటాన్ చెరు, మార్చి 5 (సమయం న్యూస్):** రంజాన్ పవిత్ర మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు హిందూ--ముస్లింల ఐక్యతకు ప్రతీకలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. రామచంద్రాపురం పరిధిలోని భారతి నగర్ డివిజన్‌లో ఉన్న ఓల్డ్ ఎంఐజి ఫేజ్--1లో గల మసీదే మహమ్మదీయా వద్ద గురువారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ రంజాన్ నెల ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఉపవాసం, ప్రార్థనలు, దానం వంటి ఆచారాలతో ఈ మాసాన్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని తెలిపారు. ఇలాంటి ఇఫ్తార్ విందులు పరస్పర స్నేహభావాన్ని పెంపొందిస్తూ సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని అన్నారు. పటాన్ చెరు పట్టణంలో ఈ నెల 13వ తేదీన నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమానికి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజల మధ్య సోదరభావం, మత సామరస్యాన్ని పెంపొందించే కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ మద్దతు ఇస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షులు అబ్దుల్ హమీద్, ఎండి మెహబూబ్, మొయిన్, పరమేష్ యాదవ్‌తో పాటు స్థానిక సీనియర్ నాయకులు, ముస్లిం పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే అక్కడి ప్రజలతో మమేకమై రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని కలిసిన చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య ..



**చేవెళ్ల మార్చి: 5 ( సమయం న్యూస్) :** ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు ఏనుముల రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి చేవెళ్ల నియోజకవర్గంలో చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతిపత్రం సమర్పించిన చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య గచేవెళ్ల నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణాలు, తాగునీటి సమస్య పరిష్కారం, విద్యా మరియు వైద్య సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై ముఖ్యమంత్రి తో విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## నేడు కీర్తిశేషులు మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి జ్ఞాపకర్థం

**కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రాజేందరెడ్డి ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం**

**ముఖ్యఅతిథిగా పాల్గొననున్న తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్రెడ్డి**




**యాలాల మండలం, మార్చి 5 (సమయం న్యూస్):** మండల కేంద్రంలోని చావడి దగ్గరా కీర్తిశేషులు మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి జ్ఞాపకర్థంగా యాలాల్ మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చలి వేంద్ర కేద్రాని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోలనీరాజ బాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ నెంబర్లు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని మనవిగ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య

# చెల్లించి రసీదు పొందగలరు.

**మీ యొక్క ఇంటి పన్ను బకాయిలు, వ్యాపార లైసెన్స్ ఫీజులు,**

**నల్లా బిల్లులు వెంటనే మీ ఏరియా బిల్ కలెక్టర్, వార్డు ఆఫీసర్,**

**పురపాలక కార్యాలయంలో,లేదా ఆన్ లైన్ లో కానీ వెంటనే చెల్లించి రసీదు పొందగలరు.**

**తాండూరు మున్సిపల్ కమిషనర్ పి. మధుసూదన్ రెడ్డి**

**తాండూరు మున్సిపల్, మార్చి 05(సమయం న్యూస్) :** తాండూర్ పట్టణ ప్రజలకు మనవి చేయునది ఏమనగా మీ యొక్క ఇంటి పన్ను బకాయిలు,వ్యాపార లైసెన్స్ ఫీజులు,నల్లా బిల్లులు వెంటనే మీ ఏరియా బిల్ కలెక్టర్ నకు గాని వార్డు ఆఫీసర్ నకు గాని పురపాలక కార్యాలయంలో లేదా ఆన్‌లైన్‌లో కానీ వెంటనే చెల్లించి రసీదు పొందగలరు లేనిచో పురపాలక చట్టము 2019 ననుసరించి మీ స్థిర చర అస్థులను జప్తు చేయబడును పరిసరాలను పరిశుభ్రంగా వుంచండి. చెత్త ను మురికి కాలవలో పడవేయకండి మీ ఇంటిలోని తడి పొడి చెత్తను వెరుచెసి మీ ఇంటికి వచ్చే చెత్త సేకరించే ఆటోలోనే వేయండి. బహిరంగ ప్రదేశంలో చెత్తవేయడం మరియు ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడమైనది. మన పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచుకుందాం. ఆరోగ్యాలను కాపాడుకుందాం. సకాలములో పన్నులు చెల్లించండి మన పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరు కమీషనర్

తాండూర్ మున్సిపాలిటీ వికారాబాద్ జిల్లా

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది

**- భీమ్ భరత్ గారు**

**ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ,వారి సతీమణి రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ గారు**



**చేవెళ్ల మార్చ్: 5 (సమయం న్యూస్ ) :** శంకర్ పల్లి మండల పరిధిలో చందిప్ప గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఈరోజు ఘనంగా ప్రారంభించిన లిచేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ,శ్రీజ్యోతి భీమ్ భరత్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లీ మండలం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, బద్దం కృష్ణ రెడ్డి , సేవాలాల్ అధ్యక్షులు నసీరోద్దీన్ మాజీ ఎంపిటిసి అజాజ్ , కౌన్సిలర్ సమీ, డైరెక్టర్ సుధాకర్ రెడ్డి , శశికిరణ్ , తౌఫీక్ , శివ , అంతప్పగూడ పెంటయ్య , యూత్ కాంగ్రెస్ నాయకులు సంజయ్ , సీనియర్ నాయకులు , స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిరుత దాడిలో లేగ దూడ మృతి



**పటాన్ చెరు(జిన్నారం), మార్చి 5 (సమయం న్యూస్):** గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి అటవీ ప్రాంతంలో చిరుత దాడిలో లేగ దూడ మృతి చెందిన ఘటన గురువారం స్థానికంగా కలకలం రేపింది. ఈ సంఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. స్థానికుల కథనం ప్రకారం కాజిపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల వేణుకు సంబంధించిన లేగ దూడ గురువారం ఉదయం మేత కోసం సమీప అటవీ ప్రాంతానికి వెళ్లింది. ఖాజీ చెరువు సమీపంలోని కానుగ చెట్ల బావి వద్దకు చేరుకున్న సమయంలో దాగి ఉన్న చిరుత ఒక్కసారిగా దాడి చేసినట్లు భావిస్తున్నారు. కొద్దిసేపటికే దూడ అక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు గుర్తించారు. మధ్యాహ్నం సమయంలో పశువులను వెతుక్కుంటూ వెళ్లిన గ్రామస్తులకు దూడ మృతి చెందిన విషయం తెలిసింది. వెంటనే వారు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు పరిస్థితిని పరిశీలించి పంచనామ నిర్వహించారు. దూడపై ఉన్న గాయాల ఆధారంగా ఇది చిరుత దాడి వల్లే మృతి చెందినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనతో కాజిపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఇటీవలి కాలంలో అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న గ్రామాల వద్ద అడవి జంతువుల సంచారం పెరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో చిరుత కనిపిస్తున్నట్లు కొంతమంది గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. ఒంటరిగా అడవి ప్రాంతాల్లోకి వెళ్లకూడదని, పశువులను మేతకు తీసుకెళ్లే సమయంలో గుంపులుగా వెళ్లాలని తెలిపారు. రాత్రి సమయంలో పశువులను బయట వదిలేయకుండా కట్టడి చేయాలని, ఏదైనా అడవి జంతువు కనిపించినట్లయితే వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అటవీ ప్రాంతానికి సమీప గ్రామాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఇదే సమయంలో దూడ యజమానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందించే విషయంలో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఘటనతో కాజిపల్లి గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, అడవి జంతువుల సంచారాన్ని నియంత్రించేందుకు అటవీ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కోహినూర్ ఫీడ్స్ ఆధ్వర్యంలో గోధుమ క్షేత్ర ప్రదర్శన

**ఆదిలాబాద్, మార్చి 5 (సమయం న్యూస్):** జిల్లాలోని తలమడుగు మండలం కజ్జర్ల గ్రామంలో కోహినూర్ ఫీడ్స్ వారి ఆధ్వర్యంలో కేఎస్‌డబ్ల్యూ54 అనే కొత్త గోధుమ రకం క్షేత్ర ప్రదర్శనను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రైతు క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రాజశేఖర్, రవీందర్ మాట్లాడుతూ కేఎస్‌డబ్ల్యూ-54 గోధుమ రకం అధిక దిగుబడిని ఇచ్చే రకమని తెలిపారు. సరైన సాగు పద్ధతులు పాటిస్తే ఎకరానికి సుమారు 13 నుంచి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో కోహినూర్ ఫీడ్స్ డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు పాల్గొని రైతులతో చర్చించారు. రైతులు పంట పెంపకం, ఎరువుల వినియోగం, రోగనిరోధకత వంటి అంశాలపై కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.



# బీహార్‌లో బీజేపీకా బాస్?

**పాట్నా:** బీహార్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోనున్నట్లు నితీష్ కుమార్ అధికారికంగా ప్రకటన చేశారు. తాను రాజ్యసభకు వెళ్తున్నట్టు క్లారిటీ ఇచ్చేశారు. ఈ నేపథ్యంలో తదుపరి బీహార్ ముఖ్యమంత్రి ఎవరు? అనే చర్చ మొదలైంది.

అయితే, బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న కారణంగా బీజేపీ నుంచి ముఖ్యమంత్రి స్థానం దక్కించుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ మేరకు జాతీయ మీడియాలో ఇద్దరి పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. బీహార్ కొత్త సీఎంగా సామ్రాట్ చౌదరి బాధ్యతలు చేపట్టవచ్చని తెలుస్తోం ది. అలాగే, నిత్యానంద రాయ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. కాగా, అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఇక, సామ్రాట్ చౌదరి బీహార్ రాజకీయాల్లో అంతర్భాగంగా ఉన్నారు. పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పటి నుండి ప్రస్తుతం రాష్ట్ర హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వరకు బీజేపీ నాయకుడిగా కీలక పదవులను నిర్వహించారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా రెండవసారి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సీఎం రేసు కోసం నిత్యానంద్ రాయ్ కూడా పోటీలో ఉన్నారు. రాయ్ ప్రస్తుతం హోంమంత్రిగా పనిచేస్తున్నారు. కేంద్రంలో పని చేయడానికి ముందు, రాయ్ బీహార్‌కు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. రాయ్ హాజీపూర్ నుండి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నారు. 2015లో రాయ్ పార్లమెంటరీ టికెట్ గెలుచుకుని ఉజియార్‌పూర్ నుండి ఎంపీగా పనిచేశారు. మరోవైపు.. నితీష్ కుమారుడు నిశాంత్ డిప్యూటీ సీఎం అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.



### నితీష్ కీలక వ్యాఖ్యలు..

అంతకుముందు సీఎం నితీష్ కుమార్ ట్విట్టర? వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు.'గత రెండు దశాబ్దాలకు పైగా మీరు నాపై ఉంచిన విశ్వాసం, మద్దతు నిరంతరం కొనసాగుతోంది. అదే బలంతో మేము బీహార్ రాష్ట్రానికి, మీ అందరికీ సంపూర్ణ నిబద్ధతతో సేవ చేయగలిగాం. మీ విశ్వాసం, మద్దతు వల్లే బీహార్ ఈరోజు అభివృద్ధి మరియు గౌరవానికి కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. ఇందుకు నేను గతంలో కూడా మీ అందరికీ పలుమార్లు కృతజ్ఞతలు తెలిపాను. నా పార్లమెంటరీ జీవితాన్ని ప్రారంభించినప్పటి నుంచే ఒక కోరిక నా మనసులో ఉంది. బీహార్ శాసన మండలి (విధాన మండల) రెండు సభలతో పాటు, పార్లమెంట్‌లోని రెండు సభల సభ్యుడిగా కూడా ఉండాలని ఆశించాను. ఆ క్రమంలో ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా మారాలని కోరుకుంటున్నాను. మీతో నా ఈ అనుబంధం భవిష్యత్తులో కూడా అలాగే కొనసాగుతుందని నేను పూర్తి నిజాయితీతో హామీ ఇస్తున్నాను. మీ అందరితో కలిసి అభివృద్ధి చెందిన బిహార్ నిర్మాణం అనే సంకల్పం అలాగే కొనసాగుతుంది. కొత్తగా ఏర్పడే ప్రభుత్వానికి నా పూర్తి సహకారం మరియు మార్గదర్శనం ఉంటుంది' అని ఆయన అధికారిక ప్రకటన చేశారు.

# శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం

ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, భద్రతా ఉద్రిక్తతల నేపథ్యంలో శాంతి, సంభాషణల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయని, సైనిక చర్యలకన్నా చర్చలు, రాజనీతే శాశ్వత పరిష్కారమని అన్నారు. దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో గురువారం ఫిన్లాండ్ అధ్య క్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త మీడ ియా సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి దశలో ఉంది. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయి. చట్టపరమైన వ్యవస్థ, సంభాషణ, రాజనీతిపై భారత్, ఫిన్లాండ్ నమ్మకం ఉంచుతున్నాయి" అని తెలిపారు.

### పరస్పర గౌరవం ద్వారా సమస్యలను!

ఏ సమస్యకూ సైనిక ఘర్షణలతో పరిష్కారం రాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధమైనా, పశ్చిమాసియా సంక్షోభమైనా వీలైనంత త్వరగా ముగియాలని, శాంతి నెలకొల్పే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు, పరస్పర గౌరవం, శాంతియుత జీవనం ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని సూచించారు ప్రధాని.

### సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని!

అదే సమయంలో భారత్– ఫిన్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్తున్నట్టు వెల్లడించారు మోదీ. డిజిటలై జేషన్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ టెలికాం, క్లీన్ ఎనర్జీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో కలిసి పనిచేయనున్నట్టు తెలిపారు. ఆ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.

### గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలంటూ!



వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక మార్పిడి పెరగడానికి తాజా ఒప్పందాలు దోహదపడతాయని ప్రధాని పేర్కొన్నారు. ఫిన్లాండ్ కంపెనీలు భారత అభివృద్ధిలో ఇప్పటికే కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ముఖ్యంగా నోకియా మొబైల్ ఫోన్లు, టెలికాం నెట్‌వర్క్‌లు కోట్లాది భారతీయులను అనుసంధానించాయని చెప్పారు. అదేవిధంగా ఫిన్లాండ్ ఆర్కిటెక్ట్‌ల సహకారంతో చెనాబ్ నది పై ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన నిర్మించామని వివరించారు. అసోంలోని నుమాలిగఢ్?లో బాంబూ నుంచి బయోఎథనాల్ తయారు చేసే అతిపెద్ద రిఫైనరీని కూడా రెండు దేశాల భాగస్వామ్యంతో నిర్మించామని తెలిపారు. ఇవి గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలని చెప్పారు.

### దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దీని ద్వారా సస్టైనబిలిటీపై కొత్త ఆలోచనలు, పెట్టుబడులు ఆకర్షించవచ్చని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సవాళ్లను ఎదు–ర్కోవాలంటే గ్లోబల్ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని కూడా ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిర్మూలించేందుకు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

### ఐరాసలో భారత్‌తు స్థానం అత్యంత అవసరం!

ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యవస్థ మార్పు దశలో ఉందని, గ్లోబల్ సౌత్ దేశాలు భవిష్యత్ దిశను నిర్ణయిస్తాయని తెలిపారు. భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలంటూ బహిరంగ మద్దతు ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు స్థానం అత్యంత అవసరమని అన్నారు.

### వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యంగా!

ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం చాలా కాలంగా సాగుతోందని, శాశ్వత శాంతి ఐక్యరాజ్యసమితి సూత్రాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే భారత్ యూరోపియన్ యూనియన్ సంబంధాలు మరింత బలోపేతం కావాలని, వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యమని తెలిపారు. ఫిన్లాండ్‌లో భారతీయుల సంఖ్య పెరుగుతుండటం రెండు దేశాల మధ్య ప్రజల సంబంధాలను బలోపేతం చేస్తోందని స్టబ్ చెప్పారు. ముఖ్యంగా హెల్సింకి, ఎస్పో ప్రాంతాల్లో వేలాది భారతీయులు నివసిస్తున్నారని వెల్లడించారు. ఇక స్టబ్ ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్‌లో పాల్గొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ మోదీ సరదాగా స్పందించారు. "మీలా ఉత్సాహవంతుడైన నాయకుడితో కలిసి ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే ట్రయాథ్లాన్‌ను భారత్––ఫిన్లాండ్ సంబంధాల్లో సాధిస్తాం" అని అన్నారు. ఏదేమైనా ప్రపంచంలో పెరుగుతున్న యుద్ధ వాతావరణంలో శాంతి, సంభాషణ, రాజనీతిని ప్రాధాన్యం ఇస్తూ భారత్ తన వైఖరిని స్పష్టంగా ప్రకటించింది.

# భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు

పశ్చిమాసియా సైనిక ఘర్షణ చివరకు భారత్ పొరుగుదేశం దాకా చేరుకుందని, అయినా ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. శ్రీలంక సమీపంలోని హిందూ మహాసముద్రంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌకను అమెరికా జలాంతర్గామి ముంచేసినా మోదీ మాట్లాడకపోవడం సరికాదన్నారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ట్వీట్ చేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో మన దేశం తరఫున ధైర్యంగా నిలువగలిగే, మాట్లాడగలిగే నాయకుడు కావాలని రాహుల్ పేర్కొన్నారు. కానీ భారతదేశ వ్యూహాత్మక స్వతంత్రతను ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చారని మండిపడ్డారు.

ఇరాన్ నౌకను అమెరికా ముంచేసిన అంశంపై ఇప్పటిదాకా భారత ప్రధాని ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న సైనిక ఘర్షణ వల్ల భారత్‌కు జరిగే ముడి చమురు సప్లైలకూ ముప్పు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భారత్ వినియోగించే ముడి చమురులో 40 శాతానికిపైగా ఇరాన్‌కు చెందిన హోర్ముజ్ జలసంధి మీదుగానే వస్తుంటుందని గుర్తుచేశారు. ఈ పరిణామాలు ముడి చమురు, సహజ వాయువు విభాగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని రాహుల్ హెచ్చరించారు. ప్రస్తుతం యావత్ ప్రపంచం అనిశ్చితిలో ఉందని, రాబోయేది కష్టకాలమని ఆయన వ్యాఖ్యానించారు.

### భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు

భారత ప్రభుత్వం గతంలో ఎన్నడూ ఇంత పిరికిగా, భయంగా వ్యవహరించలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శించారు. శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా ముంచేసిన ఘటనపై మాట్లాడేందుకూ ప్రధాని మోదీ సాహసించడం లేదని ఆయన మండిపడ్డారు.



ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అమెరికా హత్య చేసిన ఘటనపై స్పందించని మోదీ, ఇరాన్ యుద్ధ నౌక ఘటనపై మాట్లాడకపోవడంలో పెద్ద విడ్డూరమేం లేదన్నారు. ఈమేరకు జైరామ్ రమేశ్ ఒక ట్వీట్ చేశారు. భారత నౌకాదళం మిలన్ సైనిక విన్యాసాలు తొలిసారిగా 1995లో జరిగాయని, 13వసారి ఈ కార్యక్రమాన్ని 2026 ఫిబ్రవరి 19 నుంచి 25 వరకు విశాఖపట్నంలో నిర్వహించారని ఆయన చెప్పారు. ఈ విన్యాసాలను స్వయంగా భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమెరికా, ఇరాన్ సహా 18 దేశాల యుద్ధనౌకలు పాల్గొన్నాయన్నారు. విశాఖపట్నం నుంచి స్వదేశానికి తిరిగి వెళ్తున్న ఇరాన్ యుద్ధ నౌకను మార్చి 4న శ్రీలంక సమీపంలో అమెరికా ముంచేయడాన్ని జైరామ్ రమేశ్ ఖండించారు. దీనిపై ఇప్పటిదాకా భారత్ ఎలాంటి అధికారిక ప్రకటనను విడుదల చేయకపోవడం దారుణమన్నారు.

### 'భారత్ ఆహ్వానించకపోతే ఇరాన్ నౌక వచ్చేదే కాదుట'

భారత ప్రభుత్వం ఆహ్వానం మేరకే ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌక మిలన్ 2026 సైనిక విన్యాసాలకు వచ్చిందని మాజీ విదేశాంగ శాఖ కార్యదర్శి కన్వల్ సిబ్బల్ తెలిపారు. 'ఆ నౌకను అమెరికా అన్యాయంగా ముంచేసిన ఘటనపై స్పందించాల్సిన బాధ్యత భారత్‌పై ఉంటుంది. ఇలాంటి సున్నితమైన అంశాన్ని భారత్ విస్మరించడం సరికాదు. భారత్ ఆహ్వానించకుంటే, ఆ యుద్ధనౌక విశాఖపట్నానికి వచ్చేదే కాదు. మనమే ఆ నౌకకు ఆతిథ్యం ఇచ్చాం. సైనిక విన్యాసాల్లో పాల్గొనడానికి వచ్చినందుకు ఆ నౌకలోని ఇరాన్ సైనికులు ఆయుధాలు, ఆత్మరక్షణ సాధనాలను తీసుకొని రాలేదు. ఆ ఇరాన్ సైనికులు భారత రాష్ట్రపతి ఎదుట పరేడ్ కూడా చేశారు. విశాఖలో జరిగిన సైనిక విన్యాసాలకు రావడం లేదని చివరి నిమిషంలో అమెరికా ప్రకటించింది. ఈనేపథ్యంలో ఇరాన్ యుద్ధనౌక కదలికలపై ముందస్తు అవగాహనతోనే అమెరికా ఈ దాడి చేసి ఉండొచ్చు. భారత్ వైపు నుంచి ఆ నౌక వస్తోందనే విషయాన్ని కూడా మర్చిపోయి అమెరికా ఈ ఎటాక్ చేసింది. అమెరికా దాడితో భారత్‌కు రాజకీయ, సైనిక సంబంధాలు లేనే లేవు. మనదేశానికి అతిథులుగా వచ్చి తిరిగి వెళ్తున్న ఇరాన్ సైనికులు చనిపోయినందుకు కనీసం నివాళులు అర్పించాల్సిన నైతిక బాధ్యత భారత నేవీపై ఉంది' అని కన్వల్ సిబ్బల్ తెలిపారు.

## రాజ్యసభ అభ్యర్థిగా బిహార్ సీఎం నీతీశ్ కుమార్ నామినేషన్



బిహార్ సీఎంగా సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్ ఇక పెద్దల సభకు వెళ్లనున్నారు. ఈ మేరకు రాజ్యసభ అభ్యర్థిగా గురువారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు ఎన్?డీఏ అభ్యర్థులు ఉపేంద్ర కుశ్వాహా, బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంతో త్వరలోనే నీతీశ్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేయనున్నారు. త్వరలో బిహార్‌లో ఏర్పడబోయే నూతన ప్రభుత్వానికి తన సహకారం ఉంటుందని నీతీశ్ కుమార్ అంతకుముందు ఎక్స్‌లో పోస్టు చేశారు. శాసనసభ, శాసనమండలితో పాటు పార్లమెంటు ఉభయ సభల్లోనూ సభ్యుడిగా ఉండాలనేది తన ఆకాంక్ష అని అందులో రాసుకొచ్చారు. అదేవిధంగా రెండు దశాబ్దాలుగా తనను నమ్మి మద్దతు తెలిపిన వారికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. వారి మద్దతు వల్లే త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రాజ్యసభ ఎంపీగా తన ప్రయాణాన్ని ప్రారంభించాలని, అయితే కొత్త బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా, బిహార్?తో తన బంధం కొనసాగుతోందని చెప్పారు. అదేవిధంగా భవిష్యత్తులోనూ బిహార్ అభివృద్ధికి కృషి చేస్తానని నీతీశ్ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

### అమిత్ షా హాజరు

నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. తొలుత పట్నాకు చేరుకున్న ఆయన పార్టీ చీఫ్ నితిన్ నబీన్?ను కలిశారు. ఆ తర్వాత నీతీశ్? కుమార్? అధికారిక నివాసానికి వెళ్లి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా చేసిన సేవలను అమిత్?షా ప్రశంసించారు. బిహార్ అభివృద్ధికి నీతీశ్? చేసిన కృషిని షా గుర్తుచేశారు. 2005 నుంచి ఇప్పటివరకు బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ చేసిన సేవలు రాష్ట్ర చరిత్రలో స్వర్ణ అధ్యాయంగా నిలుస్తాయని కొనియాడారు. అదేవిధంగా ప్రధాని మోదీ నాయకత్వంలో గత 11 సంవత్సరాలు బిహార్ పురోగతికి నీతీశ్ గణనీయమైన కృషి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అన్ని రకాల పథకాలు రాష్ట్ర ప్రజలకు చేరేలా నీతీశ్ కుమార్ కృషి చేశారని తెలిపారు. అలాంటి వ్యక్తి రాజ్యసభ సభ్యుడిగా మళ్లీ దిల్లీకి తిరిగి రావడాన్ని ఎన్డీఏ తరఫున స్వాగతిస్తున్నామని అమిత్ షా పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా నీతీశ్ చేసిన సేవలు బిహార్ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని, అలాగే గౌరవిస్తారని షా పేర్కొన్నారు.

### కాంగ్రెస్, ఆర్‌జేడీ తీవ్ర విమర్శలు

మరోవైపు, నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఆర్?జేడీ నేత తేజస్వీ యాదవ్ బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ రాజకీయంగా నీతీశ్ కుమార్‌ను 'హైజాక్' చేసిందని ఆరోపించారు. నీతీశ్?ను సీఎం పదవి నుంచి తొలగించడానికి బీజేపీ సుముఖంగా ఉందని గతంలో చేసిన వాదనలను పునరుద్ఘాటించారు. ప్రస్తుతం అదే జరిగిందన్నారు.

"మేం ముందునుంచే చెప్పాం. నీతీశ్ ఆరు నెలలకంటే ఎక్కువ కాలం ఆ పదవిలో ఉండరని. అంతేకాదు, బీజేపీ ఎవరితో పొత్తు పెట్టుకున్న వారిని నాశనం చేసిన చరిత్ర ఉంది. ఓబీసీలు, దళితులు, గిరిజన వర్గాలకు అనుకూలంగా నిలిచే నాయకత్వాన్ని బీజేపీ కోరుకోవడం లేదు. ఏదేమైనా మేం చెప్పిందే ఇప్పుడు నిజమవుతోంది. నీతీశ్ కుమార్‌ను కేంద్ర రాజకీయాలకు పంపడం బిహార్ ప్రజల ఆశయాలకు విరుద్ధం" అని తేజస్వీ ఆరోపించారు.ల ఇదిలా ఉండగా, నీతీశ్ కుమార్? తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కర్రీడా తీవ్రంగా స్పందించారు. "బిహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ చెప్పిందే ఇప్పుడు నిజమైంది. నీతీశ్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు జరిగిన భారీ ద్రోహం" అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్?లో రాసుకొచ్చారు.

## భారత్‌కు ఎలాంటి సమయంలోనైనా చమురు సరఫరా చేయడానికి మేం సిద్ధం

పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళనల నడుమ రష్యా కీలక ప్రకటన చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి పరిస్థితులు నెలకొన్నప్పటికీ, భారత్‌కు ముడి చమురు సరఫరా చేసేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉన్నామని భారత్‌లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ స్పష్టం చేశారు. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నేడు న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడిన అలిపోవ్.. చమురు సరఫరాదారులు ఎవరనేది నిర్ణయించుకోవాల్సింది భారత నాయకత్వమేనని, అయితే రష్యా మాత్రం భారత్‌కు ఆయిల్ ఇచ్చేందుకు ఎప్పుడూ సానుకూలంగానే ఉంటుందని భరోసా ఇచ్చారు. పశ్చిమ ఆసియాలో జరుగుతున్న ఘర్షణలపై స్పందిస్తూ, సమస్య ఏదైనా చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని అలిపోవ్ అభిప్రాయపడ్డారు. వీలైనంత త్వరగా ఈ ఘర్షణలకు ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే సమయంలో యుద్ధం ఇంకెంత కాలం కొనసాగుతుందని విలేకరులు ప్రశ్నించగా.. "ఆ విషయం నాకేం తెలుసు? ఈ ప్రశ్నకు సమాధానం నాకంటే అమెరికాకే బాగా తెలుసు" అని ఆయన వ్యంగ్యంగా బదులిచ్చారు. మరోవైపు, ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన సాయుధ దాడులను రష్యా తీవ్రంగా ఖండించింది. పరిస్థితిని తిరిగి రాజకీయ, దౌత్యపరమైన పరిష్కార మార్గంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. ఈ మేరకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్, ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీతో శనివారం ఫోన్లో మాట్లాడారు. ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించిన శాంతియుత చర్చలకు విఘాతం కలిగించేలా అమెరికా, ఇజ్రాయెల్ వ్యవహరించాయని, వారి దుందుడుకు చర్యలను అడ్డుకునేందుకు ఇరాన్ నాయకత్వం తీసుకుంటున్న చర్యలను అరాఘ్చీ వివరించారు. ఈ అంశంపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశాన్ని అత్యవసరంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన రష్యా విదేశాంగ మంత్రి లావ్‌రోవ్.. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు అంతర్జాతీయ చట్టాల సూత్రాలకు, నిబంధనలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వానికి ఇవి తీవ్ర ముప్పు అని, పర్యవసానాలను పూర్తిగా విస్మరించి దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇరాన్‌పై దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పరస్పర గౌరవం, అంతర్జాతీయ చట్టాల ఆధారంగా శాంతియుత పరిష్కారాల కోసం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వేదికగా కృషి చేసేందుకు రష్యా సిద్ధంగా ఉందని లావ్‌రోవ్ హామీ ఇచ్చారు. ఇటీవల ఇరాన్ క్షిపణి సామర్థ్యాలను, సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేయడంతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో సహా పలువురు అగ్రనాయకులు మరణించడంతో పరిస్థితి మరింత దిగజారింది. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా డ్రోన్, క్షిపణి దాడులతో అమెరికా స్థావరాలు, మిత్రపక్షాల బలగాలపై విరుచుకుపడుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో రష్యా రాయబారి చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.